ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సభ్యత్వ చందా ... రూ. 13 [illegible]
ఆంధ్ర సభ్యత్వ చందా ... 6 [illegible]
విడి ప్రతి ... [illegible]
వార్షిక (సాహిత్య మాసపత్రిక)
సభ్యత్వ చందా ... 12 00
ఆంధ్ర సభ్యత్వ చందా ... 6 00
విడి ప్రతి ... 1 00
(6 వెలకంటే తక్కువ [illegible] చందాలు అంగీకరించబడవు)

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO నంపటం 50 [illegible] 232

మంగళవారం 26-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయా పైసలు

[illegible]

కెనెడీ హత్య మానవకోటిపై జరిగిన మహాపరాధం

లోక్‌సభలో ప్రధాని నెహ్రూ గాఢ సంతాపం: కీర్తిశేషునికి పార్లమెంటులో ప్రముఖుల జోహార్లు

అద్భుత జీవితం ఆకస్మికంగా అంతమైందని జకీర్ హుస్సేన్

న్యూఢిల్లీ, నవంబరు 25 :

కీర్తిశేషుడు శ్రీ కెనెడికి భారత పార్లమెంటు నేడు జోహార్లు అర్పించింది. పార్లమెంటు ఉభయసభలు సంతాపాన్ని ప్రదర్శించిన తర్వాత, ఎటువంటి కార్యక్రమము జరపకుండా రెండుసభలు వాయిదాపడిపోయినాయి. రెండుసభలలోను అమెరికాలో నేమి, ప్రపంచంలో నేమి పౌర హక్కులకోసము, శాంతి స్వాతంత్ర్యాలకోసము పోరాటం సాగించిన మహావీరుడని శ్రీ కెనెడిని అభివర్ణించారు.

లోక్‌సభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ "కెనెడి హత్య మానవకోటిపై జరిగిన మహాపరాధం," అన్నారు.

"ఈ ఘోరనేరం మన అందరికీ విషాదాన్ని కల్గిస్తున్నది. మనం దుఃఖిస్తున్నాము. అయితే ఏ ఆశయాలకోసం అయన బతికి వుండగా పాటుపడ్డారో, ఇప్పుడు ఈరకమైన వీరమరణంలోగూడా ఆయన ఆ ఆశయాలకు బ్రహ్మాండమైన ఉద్దీప్తిని చేకూర్చగల్గారు. ఈ స్మృతినుండి మనం ఉద్దీప్తిని ఉత్సాహాన్ని పొందవలసివుంది. ఆ స్మృతి జోహార్లు అర్పించవలసి వుంది."

రాజ్యసభలో

రాజ్యసభలో సభాధ్యక్షులు శ్రీ జాకీర్ హుస్సేన్, విత్తమంత్రి శ్రీ చవ్‌లు మాట్లాడారు. అత్యంత ఉత్సాహశక్తికి తావలమైన ఒక మహావ్యక్తి జీవితం ఇట్లా అంతంకావడం అత్యంత విషాదకమైన సంగతి అని డా. జాకీర్‌హుస్సేన్ అన్నారు. అధికారములో వున్నంతకాలం శ్రీ కెనెడి మానవునకు పరోధివర్గంలో చేరిన నిరంకుశత్వంమీద, దారిద్ర్యంమీద, అనారోగ్యంమీద, యుద్ధం మీద యుద్ధాన్ని సాగించారు అని అన్నారు.

సర్దార్ హుకుంసింగ్

లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్ మాట్లాడుతూ శ్రీ కెనెడి మృతి మూలంగా ప్రపంచం ఒక మహానాయకుణ్ణి, భారతదేశం ఒక అవ్యమిత్రుణ్ణి కోల్పోయింది" అన్నారు.

ఉభయసభల సభ్యులు శ్రీ కెనెడి మృతికి విచారాన్ని తెల్పుతూ, రెండు నిమిషాలపాటు మౌనంగా నిలబడ్డారు. చాలామంది సభ్యులు చల్లని దుస్తులు వేసుకు సభకు వచ్చారు. రాజ్యసభలో శ్రీ నాథన్ తమ ప్రసంగంలో ప్రపంచం శ్రీ కెనెడిని ఎప్పుడూ మరిచిపోదని, అయన విశ్వకాలం మానవజాతి నిత్య స్మరణీయుడుగా వుండిపోతారని ఉద్ఘాటించారు.

భారతదేశంపై చైనా దాడిచేసినప్పుడు శ్రీ కెనెడి మనకూర్చిన తక్షణ సహాయాన్ని గూర్చి గూడా శ్రీ చవన్ ఈసందర్భంలో స్మరించారు.

ఆ చవన్ ఇంకా ఇట్లా అన్నారు: "ప్రపంచం ఇప్పటికి 3 రోజులుగా చాలా దిగ్భ్రాంతి చెందిపోయి వుంది. అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడి జీవితం అత్యంత విషాదంగా అంతమైపోయింది. ఇది ఒక్క అమెరికాకే సంభవించిన దుఃఖసంఘటన కాదు. ప్రపంచమంతకూ కూడా ఇది దుఃఖసంఘటనే.

"అమెరికా అధ్యక్షులలో శ్రీ కెనెడి గొప్పవారు. అందరేవారు. మానవజాతి ప్రధాన నాయకులలో ఆయన ఒకరు. జరిగిన మూడు సంవత్సరాలుగా ఆయన అనుసరిస్తూ వచ్చిన విధానాలు ప్రపంచ చరిత్రలోకన్న గమనించదగినవి మార్గదర్శకాలయినవి. శాంతికీ, స్వాతంత్ర్యానికి ఆయన అమేయమైన సేవజేశారు. ప్రపంచంలో ఉద్రేకాలు తగ్గించడానికి ఆయన తనశక్తి వంచనలేకుండా కృషి చేశారు. క్యూబా వ్యవహారంలో ఎంతో వివేకంతో వ్యవహరించి ప్రపంచ యుద్ధాన్ని నివారించారు. ప్రపంచంలో భయక దేశాలకు, నిర్దిష్ట దేశాలకు మధ్యవున్న తేడాలను తొలగించడానికి ఆయన చేస్తున్న కృషి అమోఘమైంది. ముఖ్యంగా భారతదేశం ఆర్థిక అభివృద్ధికి సహాయం చెయ్యడానికి ఆయన సర్వదా ప్రయత్నించేవారు. మానవలోకం ఉద్ధరణకు ఆయనకు చేసిన పనులవల్ల, చరిత్రలో శ్రీ కెనెడిని సుస్థిరస్థానం ఏర్పడిపోయింది.

లోక్‌సభలో శ్రీ నెహ్రూ, శ్రీ కెనెడికి జోహార్లు అర్పిస్తూ ఇట్లా అన్నారు: మరణము, దుఃఖము వీటి పీడల్లో ఇప్పుడు మనం సమావేశం అవుతున్నాము. మనలో కొందరికి ఈ జరిగిపోయిన ఘోర నేరం వ్యక్తిగతంగా తీరని దుఃఖాన్ని కల్గించింది. దిగ్భ్రాంతిని కల్గించింది. అయితే ఈ జరిగిన నేరం ద్వైతుక్తిమైన అవధులను దాటిపోయింది.

అమెరికా ఉపాధ్యక్షుని హోదాలో మన రాజధానికి వస్తున్నప్పుడు లిండన్ జాన్సన్ రాష్ట్రపతిని కలుసుకున్నప్పటి చిత్రం.

కెనెడీ హత్య కేసు ముగింపు

డల్లాస్ పోలీసు అధికారి ప్రకటన

డల్లాస్, నవంబరు 25: 'అస్వాల్డ్ మృతితో అధ్యక్షుడు కెనెడీ హత్యకేసు ముగిసిపోయింది' అని డల్లాస్ పోలీసు అధికారి కేప్టెన్ విల్ ఫ్రిజ్ ప్రకటించారు.

ఈకేసులో కొత్త పక్షంకోసం పోలీసులు చూస్తూనే వుంటారని మాత్రం ఆయన అన్నారు. ఆ ప్రాతిపదికపై కేసు బహిరంగపరచబడదనీ, విచారణ జరిగితే అతనికి మరణశిక్ష తప్పక పడివుండేదనీ కూడా ఆయన అన్నారు.

జాక్ రూబీ పోలీసులతో 'ఆలిస్ పనిచేసే' వాడేనని అందుచేత పత్రికావారితో కలిసి అతనువుండటం వారికి ఆశ్చర్యం కలిగించలేదనీ తెలుస్తోంది.

రూబీ పిస్తోలుతో రావటంచూసి ఆస్వాల్డ్ భయంతో ఒక కేకపెట్టి, బేడీలువున్న చేతులను గుండెకు అడ్డంగా పెట్టుకొన్నాడట. అప్పుడు రూబీ కొంచెం వొంగి పొట్టకు గురిపెట్టి కాల్చాడట.

కెనెడీ అంటే రూబీకి పరమభక్తి అనీ, ఆయన్ని పూజించేవాడని రూబీ తోబుట్టువు ఇవాన్ బ్రాండ్ లెవినిజన్ విలేకరులతో అన్నది.

కెనెడి హత్యగురించి విన్నప్పుడు రూబీ కడుపులో పొట్టతో బాధ పడుతున్నాడట. ఈ రెండురోజులూ అతను ఆ విషయంలో చదువుతూ వున్నాడట.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి కన్నంవార్ కన్నుమూత

దేశానికి లోటు అని సంజీవరెడ్డి సంతాపం



బొంబాయి, నవంబర్ 25: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. ఎస్. కన్నంవార్ కొద్ది రోజుల నుంచి పిమ్మట గతరాత్రి మృతిచెందారు.

శ్రీ కన్నంవార్ మరి మహారాష్ట్రకేకాక మొత్తం దేశానికి తీరానిలోటు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న హైదరాబాద్‌లో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ కన్నంవార్ విశిష్ట వ్యక్తి అని ఆయన ప్రస్తుతించారు.

రేపటి బుధవారానికి శ్రీ కన్నంవార్ ముఖ్యమంత్రి పదవి స్వీకరించి సరిగా సంవత్సరమైంది.

గత శుక్రవారంనాడు ఉత్తర బొంబాయి లోని మాహిమ్ ప్రాంతంలో జెస్తవారి సభలో శ్రీ కన్నంవార్ ప్రసంగించి ఇంటికి చాలా ప్రొద్దుపోయాక తిరిగి వచ్చారు. అదే ఆయన పాల్గొన్న చివరిసభ.

శుక్రవారం అర్ధరాత్రి పిమ్మట మైకంగా వున్నట్లు ఆయన అన్నారు. తర్వాత స్పృహ కోల్పోతే తప్పింది. గదివారనుంతా అయితే స్థితిలో వున్నారు. రాత్రిమటుకు నిద్రపుచ్చేటట్టు డాక్టర్లతో మాట్లాడారు. తిరిగి ఆదివారం ఉదయం స్పృహ కొంత తప్పింది. జాల్ పటేల్, ఆర్. వి. సాదే, వి. హెచ్. టాల్పాలే, ఎమ్. ఎస్. కైలాస్ (ఆరోగ్యశాఖ ఉపమంత్రి) వంటి పేరు డాక్టర్లు ఆయన్ను పరీక్షించారు. గుండెలో రక్తం గడ్డకట్టుకొనడంతో, బలహీనంతో శ్రీ కన్నంవార్ బాధపడుతున్నట్లు వైద్యులు నిర్ణయించారు.

ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు సెయింట్‌జార్జి ఆస్పత్రిలో చేర్చారు. రాత్రి 10-15 కు కుడికాలు బాధపెట్టుతున్నదన్నారు. మరికొంది నిమిషాలకు ఆయన పరిస్థితి విషమమైనది. రాత్రి 10-50 కు శ్రీ కన్నంవార్ శాశ్వతంగా కన్నుమూశారు. ఆ సమయంలో భార్య శ్రీమతి గోపికాబాయ్ కన్నంవార్ భర్త తోడనే వున్నారు.

శ్రీ కన్నంవార్ మృతి వార్తను, పూనాలో వున్న శ్రీ హెచ్. కె. వైనానికి వెంటనే తెలిపారు.

సోమవారం సాయంకాలం నాలుగు గంటలకు శ్రీ కన్నంవార్‌కు అంత్యక్రియలు జరుపుతారు. ఆ సమయానికి భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ బొంబాయి రాగలరని అడిగినట్లు శ్రీ చవన్ కేంద్రప్రభుత్వానికి వెళ్లినందున శ్రీ కన్నంవార్ 1962 నవంబర్ 20 వ తేదీన బొంబాయి ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ కన్నంవార్ వయసు 63 సంవత్సరాలు. ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. శ్రీ కన్నంవార్ తన 18 వ ఏట లొమ్మదేశ్ బాలిక గోపికాబాయ్‌ను వివాహమాడారు. ఆంధ్రా మునిసిపాలిటీ వస్త్రుల వసూలుదారు కుమారుడు కన్నంవార్ బాల్యంలోనే స్వాతంత్ర్యోద్యమంలో ప్రవేశించారు. సమావేశం అవుతుంది.

కన్నంవార్ మృతి

లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ, నవంబర్ 25; మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ గౌరవ సంస్మరణనిమిత్తం నేడు లోక్‌సభ ఒక నిమిషంపాటు నిశ్శబ్దత పాటించింది.

శ్రీ కెనెడికి సభ జోహార్లు అర్పించిన మీదట సభాపతి శ్రీ హుకుమ్‌సింగ్ శ్రీ కన్నంవార్ మృతిగురించి ప్రస్తావించారు.

1950-52 సంవత్సరాలలో తాత్కాలికపు పార్లమెంటులో శ్రీ కన్నంవార్ సభ్యులని, అయన మృతికి విక్కితి విచారిస్తున్నామని సభాపతి అన్నారు.

లోకసభ అభిశంసన సభాపతి శ్రీ కన్నంవార్ కుటుంబానికి, మహారాష్ట్ర ప్రభుత్వానికీ తమ సంతాపం తెలుపుతారు.

రాధాకృష్ణన్ సంతాపం

న్యూఢిల్లీ, నవంబర్ 25: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. ఎస్. కన్నంవార్ మృతికి సంతాపం తెలియచేస్తూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌కు సందేశం పంపారు.

అందులో యిలావుంది: "శ్రీ కన్నంవార్ మృతి చెందినట్లువిని చాలా కలతచెందినాను. అయన శాంతిమూర్తి. ప్రశాంతంగా వైనా సమర్థతతో పనులుచేసుకొని పోయే ముఖ్యమంత్రి. ఆయనకు ఆరోగ్యంగా వున్నదని విన్నాను. అయితే మరణానికి దారితీసేటంతటి సమస్తి అని అనుకోలేదు. అయన కుటుంబానికి, మహారాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి నా సానుభూతి."

వారంరోజులు విచార ప్రకటన

బొంబాయి, నవంబర్ 25: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్‌మృతికి వారం రోజులపాటు విచార ముద్ర ధరించాలని గవర్నర్ శ్రీ హెచ్. కె. వైనాని ఉత్తరువు చేశారు.

ఈ ఏడురోజులలోను అన్ని ప్రభుత్వ భవనాలపైనావతాకాలు పతాకస్థంభానికి సగం ఎత్తున ఎగురవేయ బడుతవి. ప్రభుత్వం అధ్వర్యాన ఎటువంటి ఉత్సవాలు వుండవని మంగళవారంనాడు ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేయ బడుతవి.

బొంబాయిలో సంతాపం

బొంబాయి, నవంబర్ 25: మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ గౌరవ సంస్మరణ చిహ్నంగా నేడిచ్చట అన్ని ప్రభుత్వ భవనాలపైన, రాజభవనాలపైన, కార్పొరేషన్ భవనంపైన, వాణిజ్య భవనాలపైన, రక్షణశాఖ సంస్థలపైన, హార్బర్‌లోని నౌకలపైన పతాకాలను పతాక స్తంభానికి సగం ఎత్తున ఎగురవేశారు.

ముఖ్యమంత్రి భవనంలోని ప్రధానశాలలో కన్నంవార్ భౌతిక దేహాన్ని వుంచగా ఉదయం నుంచి ప్రజలు తండోపతండాలుగా వచ్చి నుశీతులై అంతిమ దర్శం చేసుకొని వెడుతున్నారు.

మంత్రులు, ఉన్నతాధికారులువచ్చి కన్నంవార్ సతీమణికి సానుభూతి తెలిపారు.

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప శ్రీ కన్నంవార్ మృతికి తన తీవ్రమైన విచారం తెలియచేస్తూ దేశం ఒక సమర్థపాలకుని కోల్పోయిందన్నారు.

మద్రాస్, నవం 23: హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్, ఆర్థిక సంబంధాలు శ్రీ చిత్తరంజన్ కౌవార్ నవంబర్ 19 న గుండెపోటు ఫలితముగా చనిపోయారు. శ్రీ కౌవార్ కలకత్తా విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసముచేసి 1941 లో ఇండియన్ డిఫెన్సు అకౌంట్సు సర్వీసులో చేరారు. హిందూస్థాన్ స్టీల్‌లో చేరముందు ఉత్తరప్రదేశ్ అకౌంటెంటు జనరల్‌గా పని చేశారు. వీరి వయస్సు 48 సంవత్సరాలు. వివాహంకాలేదు.

సేనాధిపతి దౌలత్‌సింగ్ మరణవార్త విని విలపిస్తున్న ఆయన సతి.

కెనెడీ అంతిమ యాత్ర

బహ్మాండమైన ఊరేగింపుతో కాపిటల్ హిల్‌కు భౌతికదేహం

కొల్లేటి కొంగల సంరక్షణ

ఆంధ్రప్రభుత్వం నిశ్చయం

హైదరాబాదు, నవంబరు 25 : పశ్చిమ గోదావరిజిల్లా కొల్లేరు సరస్సుకు 7 మైళ్ళ దూరంలో ఉన్న గణపవరంగ్రామంలోకొల్లేటి కొంగల పొదుక కేంద్రం ఉన్నది. ఈ పక్షులకు సంబంధించి ఇంతటి పెద్ద కేంద్రం ప్రపంచంలో మరెక్కడాలేదు. ఈపక్షి సంతతి నశించిపోకుండా జాగ్రత్తపడటానికి; ఆ ప్రాంతంలో అధికారరీత్యా ఒక పక్షుల ఆశ్రయాన్ని ఏర్పాటుచేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయమై పెట్టిన జీవోను 1963లో ఒక నోటీసు జారీ చేసింది. పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో కొల్లేరు సరస్సుకు చుట్టూ 20 మైళ్ళ వ్యాసార్థంలో ఉన్న ప్రాంతంలో ఏడాది పొడుగునా ఎవ్వరూ ఆ పక్షులను వేటాడ చేయరాదు

ఈ ఆదేశాన్నిమీరి ప్రవర్తించిన మొదటి నేరస్థునికి రు. 50ల వరకు జరిమానా విధిస్తారు. రెండవ నేరస్థుడు, తదనంతర నేరస్థులకు 1 నెలవరకు జైలుశిక్ష, లేదా రు. 100 వరకు జరిమానా, లేక ఈ రెండు శిక్షలను కలిపి విధిస్తారు.

తరలింపు: లక్షలాది ప్రజల బాష్పాంజలి

వాషింగ్టన్, నవంబర్ 25 :

కీర్తిశేషుడు శ్రీ కెనెడీ అంతిమయాత్ర నిన్న ప్రారంభమైంది. ఆయన భౌతికదేహాన్ని ఒక సాయుధ అశ్వశకటంలో పెట్టి, నల్లనిగుడ్డలో చుట్టిన 'జోళ్ళ'ను మోగిస్తూ వాషింగ్టన్ వీధుల గుండా "కేపిటల్ హిల్"కు ఊరేగింపుగా తీసుకుపోతూ వుంటే ఆ వీధులలో బారులుతీరి నిలబడిన లక్షలాదిజనం దుఃఖాన్ని ఆపుకోలేక భళ్ళున శోకించారు.

దుఃఖసాగరంలో మునిగివున్న అమెరికాప్రజ తమను విడిచిపోయిన నాయకునకు చివరిసారిగా శ్రద్ధాంజలి సమర్పించేందుకు ఆ భౌతిక కాయాన్ని వైట్ హౌస్‌నుంచి కాపిటల్‌హిల్‌కు తీసువెళ్ళటం జరిగింది. అక్కడే అమెరికా కాంగ్రెసు భవనం ఉంది.

శ్రీమతి జాక్విలైన్ కెనెడి నల్లనిదుస్తులు ధరించి, మేలిముసుగు వేసుకున్నారు. తమ పిల్లలు కారొలైన్, జాన్‌లను వెంటబెట్టుకొని ఆమె సాయుధమైన అశ్వశకటానికి వెనుకగా ఒకకారులో వెళ్లారు.

ఈ ఊరేగింపుతోపాటు రవుతులేకుండా ఒక నల్లని గుర్రాన్నికూడా నడిపించి తీసుకుపోయారు. అమెరికాయొక్క మహా సేనాధిపతి కూలిపోయినప్పుడు ఇట్లా చెయ్యటం ఆచారం. అట్టి మహాసేనాధిపతి మరణానికి విచార సూచకంగా ఆ గుర్రపు జీనుకు ఉన్న రికాబులలో పాదరక్షణంమ వ్యత్యస్తంగా ఉంచుతారు. ఇప్పుడు అట్లాగే ఉంచారు.

శవవాహకులు శవపేటికను భవనంలోకి తీసుకు వెడుతుండగా 21 తుపాకులు పేల్చి గౌరవాభివందనం చేశారు. అప్పుడు శ్రీమతి కెనెడీ తమ పిల్లల చేతులు పుచ్చుకుని నిల్చున్నారు.

అక్కడ వీర్పాటైన కార్యక్రమంలో నుద్దేశించి ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎర్ల్ వారెన్ ప్రసంగిస్తూ "హింసకు దారితీసే విద్వేషాన్ని" అంతమొందించటం అవసరమని నొక్కి చెప్పారు. "ఈ విషాద సంఘటనుంచి నేర్చుకోవలసిన గుణపాఠం ఒకటి ఉన్నదా"న్నారు.

"మనం నిజంగా ఈ దేశాన్ని, న్యాయాన్ని, ప్రేమిస్తున్నట్లయితే, మన తరువాత వచ్చే వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నట్లయితే, ప్రజలను కబళించేవేసే విద్వేషానికి, మనలోమనకు విభేదాలు తెచ్చిపెట్టే అసత్యారోపణలకు స్వస్తి చెప్పాలి" అని కూడా ఆయన అన్నారు.

ఐ.ఎ.ఎఫ్ డకోటాకు ఏమైనట్లు?

22 నుంచి కన్పించటం లేదని వార్త

న్యూఢిల్లీ, నవం 24: భారత విమానబలానికి చెందిన ఒక డకోటా విమానం నవంబర్ 22 నుంచి కన్పించడంలేదు. ఇది అంతకు ముందు జమ్ము, శ్రీనగర్‌ల మధ్య పనిచేస్తూ వున్నట్లు తెలుస్తున్నది.

ఆ డకోటాలో మొత్తం 8 మందివున్నారు. ఇద్దరు వైమానికులు. తప్పినవారు భారత విమానబలానికి చెందినవారు. ప్రయాణీకులు ఎవ్వరులేరు. ఇప్పుడు ఆ విమానంకోసం అన్వేషణ జరుగుతున్నది.

అత్యధికలాభాల పన్ను రద్దుకు ఆలోచన

న్యూఢిల్లీ, నవంబర్ 25 :

"సూపర్ ప్రాఫిట్ సుంకాన్ని" వుంచడమా, రద్దుచేయడమా అన్న విషయాన్ని గూర్చి ఇప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖవారు ఆలోచిస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఈ పన్నువల్ల అనుకున్నట్లుగా పెద్ద ఆదాయం ఏమీ రావడంలేదు. అందువల్ల ఈ పన్ను అవసరమని కొందరు వాదిస్తున్నారు. కొందరు, కంపెనీల చట్టంలో లోపాలు వున్నాయని, అందుమూలంగా ఈ పన్ను మూలంగా రావలసినంత ఆదాయం రాకుండా పోతున్నదని అంటున్నారు. కంపెనీలచట్టాన్ని సవరించి, ఆ లోపాలను తొలగిస్తే, ఆ ఆదాయము పెరగగలదంటున్నారు.

ఇప్పుడు ఈ పన్నును గురించి ఇట్లా రెండువాదాలు వున్నాయిగనుక, దానిని రద్దుచేసేముందు దీనివల్ల వస్తున్న ఆదాయాన్ని గురించి సమగ్రమైన పరిశీలన ఉత్తర్వు చేయబడింది. అందువల్ల, ఆ పరిశీలన జరిగి, ఇవేకక అందితేనేగాని ఈ పన్నును వుంచడమో, తొలగించడమో పై నిర్ణయం జరగదు.

(టి. పి. ఐ.)

* వర్గ ప్రకటనలు *

ఏజెన్సీ మార్పు

మేము 22-11-63 తేదీనుండి మా అమ్మకపు ఏజెంటును మార్చియున్నామని గమనింప గోరడమైనది. కాబట్టి మా పాఠకులు తమకు కావలసిన మా ప్రచురణలు ప్రస్తుతపు మా ఏజెంటు అగు

శ్రీ జె. సూర్యనారాయణ

జర్నలిస్ట్, మునిసిపల్ ఆఫీసు సమీపం, ఖమ్మం వారిద్వారా పొందగోరడమైనది.

జనరల్ మేనేజరు,
దక్కన్ క్రానికల్ & ఆంధ్ర భూమి,
సికింద్రాబాద్. (ఎ.పి.)

కనబడుటలేదు

రేడియోల సూపర్‌వైజరు, నండూరి శరభరాజు వయస్సు 36 సం॥రం.లు యెత్తు 5 అ. 5 అం॥లు సమానదాయ మాట కొంచెముర్దుగా అస్పష్టంగామువుండును. 9-9-63 నుంచి కన్పించుటలేదు. గుర్తించిన యీ క్రింది వార్కి తెలిపి ప్రార్థితులు. నండూరిమూర్తి రాజు, వేగయమ్మపేట—(ద్రాక్షారామ పోస్టు తూ॥గోదావరిజిల్లా)

ది కే. సి. పి. లిమిటెడ్
38, మౌంట్‌రోడ్, మద్రాసు-6.

తమ కంపెనీయొక్క యిరువదిరెండవ వార్షిక సర్వసభ్య సమావేశము 1963 డిసెంబరు 30 వ తేదీ సోమవారము ఉదయము 11-30 గం॥కు నెం. 38, మౌంట్‌రోడ్, మద్రాసు-6 నందలి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో జరుపబడునని యీ ప్రకటనద్వారా నోటీసు యివ్వడమైనది. 1963 డిసెంబరు 23 వ తేదీ నుండి 1963 డిసెంబరు 30 వ తేదీవరకు రెండు దినములు కలుపుకొని, కంపెనీవాటాల మార్పుదలపుస్తకములు మూసియుంచబడును.

ఫార్ ది కే. సి. పి. లిమిటెడ్
ఫార్ వి. రామకృష్ణ సన్సు ప్రైవేట్ లి॥
వి. ఎల్. దత్
డైరెక్టర్, మేనేజింగ్ ఏజంట్సు
మద్రాసు, 21-11-63.

వర్గ ప్రకటనలు

మీ వ్యాపారాభివృద్ధికి ఏజెంట్లు కావలసినా, భాగస్థులు కావలసినా; మీరు నరుకులు, స్థలాలు, పొలాలు, యంత్రాలు, పశువులు వగైరా విక్రయింప దలచినా; వేలం వేయదలచినా; కొనదలచినా; దురదృష్టవశాత్తు మీ రికార్డు, పశువులు, పిల్లలు వగైరా కనుబడకుండాపోయినా; అద్దెలకు యిండ్లు, స్థలాలు కావలసినా; మరణ వార్తలు గాని, శుభవార్తలు గాని చేయ దలచినా; పత్రికాముఖమున బంధు మిత్రులకు కృతజ్ఞత తెలుప దలచినా, పిలుపు అందజేయ గోరినా, ఆంధ్రపత్రికలో వర్గ ప్రకటనలక్రింద ప్రకటించండి.

లైను ఒకటికి ఛార్జీ ... రు. 1-25
కనీసపు ఛార్జీ ... రు. 5-00

ఎవరమలుకు:
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

ఫిలిప్సైన్స్ విశ్వవిద్యాలయం — విద్యార్థి వేతనాలు 1964-65

ఫిలిప్సైన్స్ బోర్డ్ ఆఫ్ స్కాలర్‌షిప్స్ వారిచే భారతదేశముతో సహా ఇతర ఆగ్నేయ ఆసియా దేశాలకై ఉద్దేశింపబడిన ఆరు విద్యార్థి వేతనాలను ఇచ్చుటకై దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ స్కాలర్‌షిప్పులు అర్హికళాశ్రమము, చరిత్ర, ప్రభుత్వము (పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్‌తో సహా), సాంఘిక శాస్త్రము, మానవ శాస్త్రములలో మాస్టర్స్ డిగ్రీకై విద్యాభ్యాసానికి ఇవ్వబడతాయి.

విలువ: (i) జీవితానమరాలకై వెజుకు 200 పీసాలు (ii) పుస్తకాలకు 200 పీసాలు (iii) దుస్తులకై అలవెన్సు 100 పీసాలు మరియు (iv) రానూ, పోనూ విమాన ప్రయాణ సౌకర్యం.

కాలవరిమితి: పదిమాసాలు తగిన అభ్యర్థులకు ఇంకొక ఏడుమాసాలపాటు పొడిగించే అవకాశం వున్నది.

వయఃపరిమితి: 1964 జనవరి 1 వ తేదీనాటికి 35 సంవత్సరాలలోపు.

దరఖాస్తు చేరవలసిన ఆఖరుతేదీ: 1963 డిసెంబరు 20.

పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారములకు ఈ క్రింది చిరునామాకు దరఖాస్తు చేయండి:
మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వము
సెక్షన్ ఎన్‌సిహెచ్ 1, 21, 'బి' బ్లాక్, సెంట్రల్ సెక్రెటేరియట్, న్యూఢిల్లీ
DA 63/391

శంఖవరం పంచాయతీ, కడపజిల్లా
సీల్డు టెండరు నోటీసు

కడప జిల్లా, శంఖవరం గ్రామ పంచాయతీ తాలూకు క్రింది పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు 5-12-63 తేది సా॥ 4 గంటలవరకు పంచాయతీ ప్రసిడెంటువారికి తీసుకోబడును. ఆ రోజు సా॥4-30 గంటలకు సరదు టెండర్లు తెరువబడును. మిగతావివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోగలరు. టెండర్లు సాదా కాగితంపైన పెట్టవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన డిపాజిటు
1.	చింతలపల్లె—శంఖవరం రోడ్డు రిపేరీ-చింతలపల్లె గ్రామంలో క్రింది మరుగు దొడ్ల నిర్మాణం	రు. 5,000/-	రు. 250/-
2.	ఆరులవాండ్లపల్లిలో ఒకటి ...	1,350/-	70/-
3.	చకల —డిటో— ...	1,600/-	80/-
4.	రూడెం పల్లిలో —డిటో— ...	2,000/-	100/-

తేది 23-11-63. వి. వెంకటేశ్వర్లు, ప్రసిడెంటు.

మచిలీపట్నం మునిసిపాలిటీ — టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు 7-12-1963 తేది సా॥ 3 గం॥లవరకు కమీషనరుగారిచే గాని, వారిచే అధికారముపొందినవారిచేగాని స్వీకరించబడును. తదుపరి హాజరుగావున్న టెండరుదారుల సమక్షమున, అదే తేది సా॥ 3-30 గంటలకు తెరువబడును. మునిసిపల్ ఇంజనీరు టెండరు ఫారము ఒకటికి రూ. 10-20 వ.పై చెల్లించి, 6-12-1963 వ తేదీ సా॥ 5 గంటలుతోపల మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవలెను. సదరు టెండరు పురపాలకసంఘమువారి ఆమోదమునకు లోబడును. ఎట్టి కారణము పుదుపరించబడయే, ఏ ఒక్క టెండరు గాని లేక మొత్తం టెండర్లుగాని నిరాకరించుటకు పురపాలక సంఘమువారికి అధికారము కలదు. ఇతర వివరములు, ఇంజనీరుగారి ఆఫీసుందు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	అంచనా మొత్తం	పని సుమారు విలువ	టెండరు డిపాజిట్టు
1.	వీధులు పూడ్చు పనివారలకు గృహములు నిర్మించుట. 7 బ్లాకులు.	రు. 61,000/-	రు. 53,739/-	రు. 1,344/-
2.	తక్కువ జీతము గల ఉద్యోగస్తులకు గృహములు నిర్మించుట: 5 బ్లాకులు.	80,650/-	70,099/-	1,752/-

(సం) వై. మోహన్‌లాల్,
మునిసిపల్ ఇంజనీరు అండ్ ఇన్‌చార్జి కమీషనరు.
మచిలీపట్నం ||

క్రీడారంగం

హైద్రాబాద్‌కు జాతీయ వాలీబాల్ టైటిల్

సెమిఫైనల్లో హైదరాబాద్‌పై గెలుపు

గ్వాలియర్, నవంబర్ 24: నేడిక్కడ జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పురుషుల ఫైనలులో రైల్వేస్, సర్వీసెస్‌ను, స్త్రీల ఫైనలులో మదరాసు ఢిల్లీని ఓడించినవి.

పాటీం ఫలితాలివి (మొదట పేర్కొన్న వారు గెలుపొందినట్లు.)

పురుషులకు జరిగినవి:

ఫైనలు-రైల్వేస్: సర్వీసెస్ 17-15, 15-11, 15-7 పాయింట్లు.

సెమి ఫైనల్సు: సర్వీసెస్: ఢిల్లీ 15-12, 15-8, 15-8.

రైల్వేస్: హైదరాబాద్ 15-10, 11-15. 4-15, 15-4, 15-6.

స్త్రీలకు జరిగినవి: ఫైనలు: మద్రాసు: ఢిల్లీ 15-3, 15-5, 15-12.

సెమిఫైనల్సు: ఢిల్లీ: మధ్యప్రదేశ్ 15-4, 15-1, 15-10.

మద్రాసు: పంజాబ్ 9-15, 15-3, 7-15, 15-2, 15-7.

వాల్తేరు ఫైనల్లో మద్రాసు, కేరళ

ఆంధ్ర, మైసూర్‌లపై గెలుపు

విశాఖపట్టణం, నవంబరు 24: వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం కోర్టులో జరుగుతున్న దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ టోర్నమెంటులో నేడు మద్రాసు ఆంధ్రను 15-11, 15-7 పాయింట్లతోను, కేరళమైసూర్‌ను 15-10, 15-12 పాయింట్లతోను ఓడించి ఫైనల్సు చేరుకొన్నది.

ఆంధ్రజట్టు కెప్టెన్ శ్రీ మాత్యూస్ సత్యబాబు విశిష్టప్రజ్ఞ ప్రదర్శించారుకాని ఫలితంతక సోయింది. (స్వ. వి.)

నాగపూర్‌పై ఆంధ్ర విజయం

అణ్ణామలైనగర్‌లో బాస్కెట్‌బాల్ పోటీలు

అణ్ణామలైనగర్, నవంబర్ 24: నేడిక్కడ ప్రారంభమైన దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ టోర్నమెంటులో ఆంధ్ర, నాగపూర్‌ను 93-32 పాయింట్లతో ఓడించి వేసింది.

అణ్ణామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ సి. పి. రామస్వామిఅయ్యర్ ఈ టోర్నమెంటుకు ప్రారంభోత్సవం జరిపారు.

నేడే జరిగిన మరి రెండు మ్యాచీలలో కేరళ పూనాపైన (54-33 పాయింట్లు) బొంబాయి ఎస్. వి. విద్యాపీఠ్ పైన (117-28) గెలుపొందినవి.

రోవర్స్ సెమిఫైనల్లో మోహన్‌బగన్

పంజాబ్ పోలీసులపై గెలుపు

బొంబాయి, నవం 24: నేడిక్కడ రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో మోహన్ బగన్ (కలకత్తా) పంజాబ్ పోలీసు టీమును 2-0 గోలుతో ఓడించి సెమిఫైనలులో ప్రవేశించింది.

ఇన్‌సైడ్‌రెఫ్ట్‌మన్ గోస్వామి విరామానికి ముందూ, తదుపరి ఒక్కొక్క గోలు చేశారు.

"డ్రా" అయిన ఢిల్లీ పోటీలో హైదరాబాద్

న్యూఢిల్లీ, నవం 24: హైదరాబాద్ టీము సిటీ కాలేజి ఓల్డ్‌బాయిస్, గుజరాత్ ఫుట్‌బాల్ అసోసియేషన్ టీముతో సమపుజ్జీ అయినది. డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు మొదటి రవుండ్‌లో ఈ రెండుజట్లు పోటీ చెయ్యగా చెరి ఒక గోలు అయినది.

విజయవాడలో క్రికెట్ పోటీ

విజయవాడ, నవంబరు 20: 14 వ తేదీన విజయవాడ, ఎస్. ఆర్. ఆర్. అండ్ సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలకు సి. సి. వి. మేచర్లకు జరిగిన క్రికెట్ పోటీలో ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలవారు సి. సి. వి. ఆకేషర్లపై విజయం సాధించినారు.

(స్కోరు:—ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్ ప్రభుత్వ కళాశాల 152 పరుగులు—9 వికెట్లకు డిక్లేరు చేసినది. డి. రామకృష్ణ 26 అవుట్ కాలేదు. సుబ్బరాయశర్మ 125అవుట్ కాలేదు; ఎమ్. వి. అప్పారావు 4 వికెట్లు 48 పరుగులకు :

సి. సి. వి. ఆకేషర్లు. స్కోరు : 51 అంతా అవుటు అయినారు.జె. భాస్కరశర్మ (12, వరశింహమూర్తి 7 వికెట్లకు 11 పరుగులు.)

కృష్ణాజిల్లా జట్టు వివరం

బందరు, నవంబరు 19 : వెల్లూరులో డిసెంబరులో జరుగబోవు ఆంధ్ర జిల్లా బాల్ బాడ్‌మింటన్ టోర్నమెంట్లుకు కృష్ణాజిల్లా

ఢిల్లీలో రెడ్‌క్రాస్ భవనానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నవంబరు 20 న ప్రారంభోత్సవం చేశారు.

వరంగల్ పురపాలకసంఘ సమావేశంలో గందరగోళం

సభనుండి అధ్యక్షుని నిష్క్రమణ: ఉపసంఘాన్ని రద్దుచేస్తూ తీర్మానం

(స్వకీయ విలేఖరి)

వరంగల్, నవంబరు 25: వరంగల్ పురపాలకసంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం ప్రస్తుతము 9 మంది సభ్యులతో వున్న ఉద్యోగనియామకాలు చేసే ఉపఉపసంఘాన్ని రద్దు చేస్తూనూ, కొత్తగా ఉపసంఘం ఏర్పాటుకు సభ్యులను నియమించే అధికారము కౌన్సిలర్ శ్రీ పి. మహమ్మద్ తాహాకు యిస్తూనూ చేసిన తీర్మానాన్ని మెజారిటీతో ఆమోదించింది.

గత శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ అడువల సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

మొత్తము 34 మంది సభ్యులలోను 21 మంది సభ్యులు కోరినందున ఈ ప్రత్యేక సర్వసభ్య సమావేశము జరుపబడినది.

అంతకుముందు ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి అధ్యక్షత వహించారు. పై తీర్మానంపై వచ్చిన విమర్శలకు శ్రీ అడువల సత్యనారాయణరావు సమాధానమిస్తుండగా కొందరు సభ్యులు అభ్యంతరం తెల్పే ప్రశ్నలు వేస్తూ సమావేశంలో గందరగోళ మేర్పడజేయడానికి ప్రయత్నించారు. శ్రీ ఉమారెడ్డి సమావేశంలో గందరగోళం జరుగకుండ చూచేందుకు ప్రయత్నించారు. కాని తన ప్రయత్నము విఫలమైనందున సభనుండి నిష్క్రమించి, నేరుగా ఇంటికివెళ్లారు. ఆయన వెంట కొందరు సభ్యులుకూడా సమావేశం నుండి నిష్క్రమించారు. ఆ తరువాత ఉపాధ్యక్షుడు సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. పై సమావేశము ఆమోదింపబడినది.

పురపాలక సంఘం కార్య నిర్వహణాధికారి, అధ్యక్షుడు శ్రీ ఉమారెడ్డి ఇంటికి వెళ్లి సమావేశము తిరిగి నవంబర్ 23 వ తేదీన జరుపబడుతుందని వ్రాయబడిన, అధ్యక్షుని పంతకముతోటి ఉత్తర్వు కాగిలాన్ని తీసుకవచ్చారు. కాని సమావేశము ఆ ఉత్తర్వును అంగీకరించలేదు. ఉపాధ్యక్షుని అధ్యక్షతన సంఘ సమావేశ కార్యక్రమం జరిపేందుకు చట్టం అనుమతిస్తుందా అని సభవారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును అడిగారు. అందుకు ఆయన సమాధానంగా, సంఘం కోరితే సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించగలరు. అందుకు ఉపాధ్యక్షుడు సమావేశాన్ని జరిపించారు.

కాల్‌పాక్కం అణుశక్తి కేంద్రం: భాభా చేస్థలపరిశీలన

మదరాసు, నవంబర్ 24 : భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డా. హెచ్. జె. భాభా, మహాబలిపురం సమీపంలో కాల్‌పాక్కం వద్ద అణుశక్తి కేంద్రం స్థాపనకు ఉద్దేశించబడిన స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలం డా. భాభాకు సచ్చిట్టుగా కనిపించింది.

డా. భాభా యీ సాయంత్రం బొంబాయికి తిరిగి వెళ్లబోయే ముందు విమానాశ్రయంవద్ద పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, యీ ప్రాజెక్టు విషయమై భారతప్రభుత్వం యింకా ఒక నిర్ణయం ఏదీ తీసుకోలేదని తెలియజేశారు. కాల్‌పాక్కం కేంద్రం నాల్గవ ప్రణాళికలో ఉత్పత్తి ప్రారంభించవచ్చునని 400 మెగావాట్ల విద్యుత్తు ఆ కేంద్రంలో ఉత్పాదన కావచ్చునని అణుశక్తి కేంద్రం అధ్యక్షుడు వ్యక్తం చేశారు.

సాంకేతిక విశ్వవిద్యాలయం: మదరాసు ప్రభుత్వ పథకం

రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ విద్యా సంస్థలను అనుబంధిస్తూ ఒక సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని స్థాపించేందుకు మద్రాసు ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేస్తున్నది.

మదరాసు సాంకేతిక విశ్వవిద్యాలయంగా మదరాస్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ—వ్యవహరించబడే యీ సంస్థ ప్రధాన కార్యాలయం అడయార్‌లో ఏర్పాటుకావచ్చునని భావిస్తున్నారు.

మదరాసు, నవంబరు 24: హిందీ వ్యతిరేక కోదృమం సందర్భంలో గతవారం అరెస్టు చేయబడిన 138 మంది ద్రవిడమున్నేత్ర కజగంవారిని. ప్రభుత్వం నేటి సాయంత్రం విడుదల చేసింది. నగరంలో అరెస్టయిన మొత్తం 280 మందిలోను యింతవరకు 151 మంది విడుదల చేయబడ్డారు.

వ్యాపారంలో నీతి నిజాయితీ ముఖ్యం

వ్యాపారస్థులకు కేంద్రమంత్రి శ్రీషా విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 25: "ఎగుమతి వ్యాపారం జాతి లక్షణాలను వెల్లడిస్తుంది. అందువలన వ్యాపారంలో నీతి, నిజాయితీకి, వస్తువుల నాణ్యతకు శ్రద్ధవహించండి" అని అంతర్జాతీయ వ్యాపార మంత్రి వ్యాపారస్థులకు ప్రధానముగా ఎగుమతి వ్యాపారస్థులకు విజ్ఞప్తి చేశారు.

"జాతిప్రభావము మారాలి. ఎగుమతిఅయ్యే వస్తువులలో 80%ను, 'క్వాలిటీ కంట్రోల్' క్రిందకు తీసుకొనిరానున్నాము" అని కేంద్ర మంత్రి శ్రీ మనూభాయి షా అన్నారు.

సహోయకార్యక్రమములు గూర్చి మాట్లాడుతూ శ్రీ మనూభాయిషా ఇలా అన్నారు:

"ఏదేశము స్వయంసమృద్ధంగా వుండజాలదు. ఎగుమతి వ్యాపారమువుంటుంది. అందుకు ప్రతిదేశములో ఏదోరూపములో సహాయం జరుగుతూనేవుంటున్నది. అంతర్జాతీయ వ్యాపారసహకారము లేనిదే ఈ రోజుల్లో సాగదు. జాతీయస్వయంసమృద్ధి అనేది కేవలం శుష్కినినాదము."

మండలి అధ్యక్షుడు శ్రీ సంఘాజీ కాప్సాళముచెప్పే చర్చనీయాంశములతో ఒక విజ్ఞప్తిని సమర్పించారు. అంతర్జాతీయ వ్యాపారమంత్రిత్వ కార్యదర్శి శ్రీ డి. ఎన్. జోషీ, శ్రీ వి. రామకృష్ణ ఐ. సి. ఎస్. (రెట్టైర్డు) సమావేశమునకు వచ్చిన ప్రముఖులలోవున్నారు.

శ్రీ మనూభాయిషా ఇలా చెప్పారు: "చందనత్తైలం ఎగుమతి వ్యాపారము మైసూరుకు గుత్త ఇచ్చేదిలేదు; అయితే పుష్పత్తిలో 60 వంతులు మైసూరులోవుంది గనుక, కృత్రిమత్తైల సోపో ప్రమాదము ఎక్కువ అయినందున వారు ముందుగా కొంత జాగ్రత్త పడుతున్నారు. ఇంకా నిర్ణయం ఏమీ జరుగలేదు. తొందర ఏమీలేదు.

"ఎగుమతి వ్యాపారములో నష్టపడేవారిని ప్రభుత్వము ఆదుకుంటుంది. మనదేశములో ఎగుమతి వ్యాపారంలో 87% స్వతంత్రమే గానే సాగుతోంది. వ్యాపారవర్గములు మారాయి. కొనుగోలు వ్యాపారములో పాడుకున్నవారిని తారుమారుచేయడము మా ఉద్దేశ్యముగాదు. అయితే వారు సంస్థలుగా ఏర్పడుటకు వీలులేదు. దిగుమతులు ఎగుమతులలో సంబంధించి వారంచేసే వారికి ప్రాధాన్యతనుంటుంది. వాస్తవముగా వాడేవారు. పాత దిగుమతి వ్యాపారస్థులు వస్తారు. అదేగా దిగుమతి వ్యాపారముచేసే వారుఎగుమతివ్యాపారము అలామారాలి. ఎగుమతి చేయకుండా మొండిగా కూచే ధోరణిపోవాలి."

మిశ్రమ నిధులు నిర్మించుటకై ఎగుమతి వ్యాపారమును వృద్ధిచేయాలని మండలి సభ్యులను కోరారు.

స్వాగతోపన్యాసములో మండలి అధ్యక్షుడు శ్రీ పి. సంఘాజీరావు ఇలా అన్నారు: "మీరు ఒక సందర్భంలో చెప్పినట్లు విదేశీద్రవ్యము కొరత మిత్రదేశాల సహకారముతో తీరదు. ఎగుమతులను వృద్ధిచేసుకొని దిగుమతులకు చెల్లింపులకు అవసరమైన మొత్తమును సంపాదించడం అవసరం. ఆర్థికం సంవత్సరంకన్న 1962-63 లో ఎగుమతులు పెరిగినా ఒక్క ఓపియాన్‌తో మినహా మిగిలిన ప్రాంతాలలో వ్యాపారవ్యత్యాసము ఎక్కువగావుంది. ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నాను. ప్రభుత్వము తీసుకున్న ఎగుమతి వ్యాపారాభివృద్ధి చర్యల ఫలితముగా ఎగుమతులను ఎక్కువచేయాలనే కుతూహలం ఎక్కువలయింది. ఈ సందర్భమున వ్యాపారస్తులు కొన్ని సౌకర్యాలను కోరడం సహజము. ఎగుమతి అభివృద్ధి వ్యవహారాలను చూసేవారికి దిగుమతులనుకూడా అనుమతించుటకు వీలుగా పరిపాలనాయంత్రాంగము మారాలి. అంటే లైసెన్సు ఇచ్చేవని, అభివృద్ధి కార్యక్రమము ఒకే విభాగముక్రింద వుండాలి. ఎగుమతి వ్యాపారాభివృద్ధి ఉద్యోగులకు మరింత ఆచరణయోగ్యము, వాస్తవదిజ్ఞానము వుండాలని మా అభిప్రాయం.

ఎగుమతి విధానము సరళముగా వుండాలి. స్వేచ్ఛగా ఎగుమతిచేసే వస్తువుల జాబితాను తరచు మార్చకూడదు. ఎగుమతి వ్యాపారశాఖవారి ప్రకటనలను ప్రచురణలను వాణిజ్య మండలులకు లభ్యము చేయాలి. ఎగుమతి వ్యాపార అవకాశాలువున్న వస్తువులకు కావలసిన ముడిసరుకులు దిగుమతి చేసుకొనుటకు అప్పులు ఇచ్చే బ్యాంకు ఏర్పాటు మానవ బాగా వుంది.

చందనత్తైలం ఎగుమతి వ్యాపారమునకు మైసూరుకు గుత్త ఇవ్వకూడదు. ఎగుమతులపై విధించ దలచిన పన్నుపై ప్రభుత్వము నిర్బంధము చేయరని తలుస్తున్నాను. శ్రీలంక, జపాన్ అధ్యక్షతను ఏర్పాటు అయిన పత్రియంపన్ను సంఘం ఎగుమతి వ్యాపారమునకు తోడ్పడే వ్యవహారాలను విక్రయం పన్ను నుండి మినహాయించాలని సిఫార్సు చేయగలదని ఆశిస్తున్నాను. స్వయంగా ఎక్స్‌పోర్టు సంస్థలు నెల్లించేవారి విషయంలో మినహా ఎక్స్‌పోర్టు సుంకముపై విక్రయం పన్నును సమాలు చేస్తున్నారు మద్రాస్ ప్రభుత్వం. విక్రయం పన్నుపై పన్నును సమాలుచేస్తున్నారుతీరు ప్రదేశ్ ప్రభుత్వము. రాష్ట్రప్రభుత్వాలు ఈ పద్ధతిని విరమింపజేయాలి. ఎగుమతులు వృద్ధి అయి, ధరలు కొనేవారికి ఆకర్షణీయముగా వుండాలంటే వుత్పత్తి ఖర్చులుతగ్గాలి. దేశంలో ధరలు ఎక్కువగా వుంటే ఎగుమతి వ్యాపారం వృద్ధికాదు. గనుక దేశంలో వస్తువుల ధరలు తగ్గాలి. వుత్పత్తి ఖర్చులు, ఎగుమతి అయ్యేవస్తువుల ధరలు తగ్గేందుకువీలుగా మజూరీల విధానము నిర్ణయం గావాలి, మజూరీ అను వుత్పత్తితో ముడిపెట్టాలి. ఎగుమతి వ్యాపారానికి అనుగుణముగా వుత్పత్తి కార్యక్రమం నిర్ణయించబడాలి."

మండలి సభ్యుల తరువాత ఎగుమతి వ్యాపారాభివృద్ధికి సంపూర్ణ సహకారమును హామీ ఇచ్చారు.

శ్రీ జె. వి. సోమయాజులు వందన సమర్పణచేశారు

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, నవంబరు 27

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: పయోలిన్ 7-45 పి. ఎస్. ఘాటికర్ : పయోలిన్ 8-15 దేశభక్తిగీతాలు 8-30 ఎస్.ఎస్.ఎస్.శాస్త్రి: పయోలిన్.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలకు 12-10 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 పి.ఎస్. ఘాటికర్: పయోలిన్ 1-40 హిం. వా. 2-00 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 కన్నడ శ్రోతలకు 7-15 హిందీ ప్రసంగం 7-30 బి వరె 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీ వరె 8-45 యుగళ గీతాలు 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ వరె 9-45 (ఉర్దూ) నాటిక 10-15 పి. ఎస్. ఘాటికర్ : పయోలిన్ 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీటర్లు (930 కిలోహెర్ట్జ్)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు (హైదరాబాద్ మాత్రమే)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వరె.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరె 12-10 రామాయణ కథ 12-30 ఎ వరె 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 (గ్రామస్థుల కార్యక్రమం 7-30 (విజయవాడనుండి రిలే) 8-00 ఎ వరె 9-15 ఢిల్లీ వరె 9-30 ఎ వరె 9-45 సంగీతామృతం 10-30 ఎ వరె 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 (హైదరాబాద్‌నుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం 7-30 పార్వతి తమ్పు 8-15 హైదరాబాద్ వరె.

మ॥ 11-30 రాష్ట్రిగానం 11-40 (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారత దేశం : చైనా భూతం 12-20 వాద్య సంగీతం 12-30 శ్రామికుల కార్యక్రమం 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 నాటిక (సంస్కృతం) 8-00 (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీ వరె 8-40 వీణ, గోటువాద్యం 8-55 ఢిల్లీ వరె 9-25 మణిమాల 9-30 ఢిల్లీ వరె 9-45 లలిత సంగీతం: వి. సరస్వతి 10-00 చిత్తూర్ సుబ్రహ్మణ్యం 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-00 అరుణ్ పక్కు 7-15 త. వా. 7-30 ఆర్. కె. శ్రీకరన్ 8-00 మధుర గీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు 1-00 (తిరుచినుండి రిలే) 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 గీత మంజరి 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలకు.

సా॥ 5-30 జి. ఎస్. దండపాణి వీణ 6-05 (పాంతియోయిదిగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 (ప్రసంగం (తమిళం) 7-45 (తిరుచినుండి రిలే) 8-00 జి. ఎస్. దండపాణి వీణ 8-45 వాద్యసంగీతం 9-00 బి. ఆర్. సి. అయ్యంగార్ 9-30 పదం జావళి 9-45 కౌముంతలం నాటిక 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 రూపకం (సంస్కృతం) 7-30 మణిత్రిరునాడు: రూపకం 7-45 మెల్లిశై.

(211.3 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వరె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వరె.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 స్థానిక ప్రకటనలు 6-35 నాటిక (తమిళం) 6-50 కదంబం 7-15 బృందగానం 7-30 బి. ఆర్. సి. అయ్యంగార్ 7-45 (ప్రసంగం ఆర్. డొరస్వామి అయ్యర్ 8-00 పంచదార నాటిక 8-30 డి. సిలు 8-55 ఢిల్లీ వరె 9-00 ఆంగ్లంలో వార్తలు 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసారసమాప్తి.

అగ్గిమార్కు వస్తువుల ఆవశ్యకత

విక్రయశాలకు మంత్రి ప్రారంభోత్సవం

మద్రాసు, నవంబర్ 22 : రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. కక్కన్ నిన్న సాయంత్రము రెవెన్యూబోర్డు కార్యాలయ ఆవరణలో నెలకొల్పబడిన అగ్గిమార్కు సరకుల విక్రయశాలకు ప్రారంభోత్సవం జరిపారు. వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ వి. కార్తికేయన్ అధ్యక్షత వహించారు.

శ్రీ పి. శ్రీనివాసరావు స్వాగతమిస్తూ అగ్గిమార్కు వస్త్ర వాడకందారుల సంక్షేమపన అభివృద్ధి సమీక్షించారు. సంఘం ఆశయాలను వివరించి ప్రభుత్వ సహకారాన్ని కోరారు.

శ్రీ కక్కన్ ప్రారంభోత్సవం జరుపుతూ ప్రజలు అగ్గిమార్కు సరుకులనే వాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కల్తీపదార్థాల వాడకాన్ని వదిలివేయ

అపూర్వమైన ప్రజా సాహసాలకు వ్యక్తి

కెనెడీకి శ్రీ నెహ్రూ జోహార్లు: భారత్ ఆప్తమిత్రుని కోల్పోయినందుకు కాంగ్రెస్‌పార్టీ విచారం

న్యూఢిల్లీ, నవంబర్ 24:

అమెరికా అధ్యక్షుడు కీ. శే. కెనెడి మంచి ప్రజ్ఞ, సాహసంగల వ్యక్తి అనీ, భారత్ కు ఆ ప్రధమిత్రుడనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు జోహారులర్పించారు.

శ్రీ కెనెడీ కుటుంబానికి పూంచ్ సమీప ప్రమాదంలో మరణించిన ఐదుగురు సైనికాధికారుల కుటుంబాలకు తమ విచారాన్ని, సానుభూతిని తెలిపే నిమిత్తం నేడు జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ సమావేశంలో మాట్లాడుతూ శ్రీనెహ్రూ శ్రీ కెనెడి ఇట్టి విషాద పరిస్థితులలో చనిపోవడం ప్రత్యేకమయిన విచారాన్ని, బాధను కలిగిస్తోందని అన్నారు. శ్రీ కెనెడీ స్వదేశంలోను, విదేశాలలోను మంచికోసమే తమ వలుకుబడిని, శ్రమను వినియోగించేవారు గనుక ఆయన ఇలా హత్యకాబడటం ప్రపంచమంతటా కూడా దుఃఖాన్ని బాధను, కలిగించిందని చెప్పారు. ఇంకా ఇలా ప్రసంగించారు.

"ప్రపంచంలో ఉద్రిక్తతల తగ్గింపుకు, అవిధంగా క్రమంగా శాంతి స్థాపనకు ఆయన కృషిచేశారు. అమెరికాలో నీగ్రో పౌరహక్కుల విషయమై ఆయన అనుసరించిన విధానాలు వచ్చినివారే ఈ హత్యకు కారణమని నేను స్పష్టంగా చెప్పలేనుగాని భావిస్తున్నాను. అమెరికా నీగ్రో విషయంలో ఏదో ముఖ్యమయిన కానం చేయాలని శ్రీ కెనెడి సంకల్పించినట్లు నాకు తోస్తున్నది. సరిగా మార్టిన్ లూథర్ కింగ్ శ్రీ-అబ్రహం లింకోలన్‌గెట్స్‌బర్గ్‌వద్ద చారిత్రాత్మకమయిన ప్రసంగం చేశారు. ఆ తరువాత ఆయన హత్యజరిగింది."

"శ్రీ కెనెడి మనదేశానికేగాక అనేక ఇతర దేశాలకు కూడా సహాయపడాలని ప్రయత్నిస్తూ వచ్చారు. ఆయన భావాలకు గనుక అమెరికాలో నిరంతరం పరిగణన లభించి వుంటే బహుశః భారత్‌కు ఇప్పటికంటె చెప్పుకోదగ్గ సహాయమే వచ్చివుండేది. ఆయన మృతికి యావత్ప్రపంచం మూకుమ్మడిగా దేశమంతటా రేపు ప్రభుత్వకార్యాలయాలను మూసివేస్తున్నాము. ఆయన మరణం యావత్తు ప్రపంచాన్నే కలిచివేసింది."

పిదప సంతాప సానుభూతుల తీర్మానాన్ని ఆమోదించారు. అందులో ఇలా వున్నది.

"శ్రీ కెనెడి విషాద హత్యవల్ల మా గాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నాము. అపూర్వమయిన దూరదృష్టిని, సాహసాన్ని, కలిగి వుండిన వ్యక్తి శ్రీ కెనెడి. ఆయన భారత స్వాతంత్ర్యానికై నిలబడ్డారు. వెనుకబడిన దేశాలకు సహాయపడాలని విధానాలను ఆయన ప్రోత్సహించారు. భారత్‌కు ఆప్తస్నేహితుడుగా భారత ప్రజలు ఆయనను గౌరవించారు. నీగ్రో హక్కులకై పోరాడారు. చాలా చిన్నవయసులోనే ఆయన ఇలా విషాదమరణం పొందడం ఎన్నో ఎంతో గొప్ప నాయకత్వం అవసరమయిన సమయంలో లభించకుండా పోయింది."

"కాంగ్రెసు పార్టీ శ్రీమతి కెనడికి, అమెరికా ప్రజలకు ప్రభుత్వానికి తమ గాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నది. ఆయన ఆదర్శాలకు ప్రపంచం ప్రోత్సాహాన్ని, సహకారాన్ని, ఇవ్వగలదు."

శ్రీ నెహ్రూ ఐదుగురు భారత సైనికాధికారుల మరణంపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు: "పూంచ్‌వద్ద హెలికాప్టర్ ప్రమాదంలో ఐదుగురు ఉన్నతసేనానులు మరణించడం మనకు పెద్ద దెబ్బ; ఎంతో విచారకరమయినది కూడాను."

లక్ష్యాన్ని మించిన భిలాయ్ ఫ్యాక్టరీ

రాయ్‌పూర్, నవంబర్ 23: భిలాయ్ ఉక్కు కర్మాగారం, 1963 వ సంవత్సరానికి నిర్దేశించిన పదిలక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించింది.

భిలాయ్ ఉక్కు ఫాక్టరీ, నిర్దేశించిన లక్ష్యంకంటె 550 టన్నులు అధికంగా ఉత్పత్తిచేసినట్లు అధికార ప్రకటననుబట్టి తెలుస్తున్నది.

ఇరాన్ సర్వే విమానం కూల్చివేత

రష్యాపై నిరసన

టెహరాన్, నవంబర్ 21: సోవియట్ మిగ్ ఫైటర్ విమానం ఒకటి నిన్న తమసర్వే విమానాన్ని కూల్చివేసినందుకు ఇరాన్, రష్యాకు "తీవ్రమైన" నిరసన తెలుపుతోందని ప్రభుత్వ వర్గాలవారు నేటిరాత్రి పేర్కొన్నారు.

సర్వే విమానంలోవున్న ఇద్దరు వ్యక్తులు మరణించారనీ, విమానచోదకుడు గాయపడ్డాడనికూడా వీరు తెల్పారు.

ఈ సంఘటన ఇరాన్ భూభాగంలో సంభవించిందనీ, విమానచోదకుని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనీ వివరించారు.

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్‌నేవ్ ప్రస్తుతం ఈ దేశంలో స్నేహపూర్వక పర్యటన జరుపుతున్నారు. ఈ సంఘటన నట్లు ఆయన "ఆశ్చర్యం" వెల్లడిస్తూ, మాస్కోను సంజాయిషీ అడుగుతామని చెప్పారు. తమ విచారాన్ని కూడా ఆయన వ్యక్తంచేశారు.

మిగ్ విమానం కాల్పులు జరిపినమీదట సర్వే విమానం కూలి, అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అగ్నికి ఆహుతి అయ్యారు. ఆ విమానం దేశపటాలు తయారుచేసే ఒక సంస్థది. వీరిరువురు ఆ సంస్థ తరఫున పనిచేస్తున్నవారు.

విమానం కూలిపోయిన ప్రాంతంనుంచి అందిన వార్తలను బట్టి, ఒక సోవియట్ మిగ్ విమానం, మరో రెండు ఇతర ఫైటర్ విమానాలు సరిహద్దును అతిక్రమించి, ఈ విమానాన్ని వెంబడించటం 50 మందికి పైగా గ్రామీణులు చూచారని తెలుస్తోంది. వెంబడించివచ్చిన విమానాలు సర్వే విమానంమీద కాల్పులు జరిపాయనీ, అది తగలబడి,సరిహద్దు సమీపంలోని టరగాజ్ ప్రాంతంలో కూలిపోయిందని చూచినవారొకరు చెప్పారు.

తగలబడిపోతున్న విమానంనుంచి చోదకుడు స్పృహతేకుండా పడిపోయాడు. ఆయనను వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు.

ఈ సంఘటన సంభవించినచోట గ్రామీణులకు మరణపాకీ గుర్తులు చాలా కనిపించాయని వార్తలు అందాయి.

అమెరికా సైన్యాధికారి జనరల్ వాల్టర్ స్వినె (జూనియర్) ఈనెల 20 న ఢిల్లీకిరాగానే, పాలం విమానాశ్రయంలో విమాన దళాధికారి వైస్-మార్షల్ అర్జన్ సింగ్ ఆయనకు స్వాగతం చెప్పారు.

భారత్ - హంగేరీ వ్యాపారాభివృద్ధి

పత్రికాగోష్ఠిలో హంగేరీ మంత్రి ఆశాభావం

బొంబాయి, నవంబర్ 24. 1966 నాటికి భారత్, హంగేరీదేశాలమధ్య వ్యాపారాభివృద్ధి రు 17 కోట్లను చేరుకోగలదని ఆశిస్తున్నామని నిన్న హంగేరీ విదేశీ వ్యాపార మంత్రి శ్రీ జెనో ఇంక్జె పత్రికాప్రతినిధులతో అన్నారు. మొన్న న్యూఢిల్లీలో ఒక వ్యాపార వప్పందంపై ఉభయదేశాల ప్రతినిధులు సంతకాలు జరిపారు. ఈ వప్పందం ద్వారా జరిగే వ్యాపారాభివృద్ధికి పైసంఖ్య తెట్టింపు ఉంటుంది.

భారత్‌ను పారిశ్రామికవంతంచేసే కార్యక్రమంలో ఉభయదేశాల సహకారావకాశాన్ని పెంచేనిమిత్తం ఉభయదేశాల వ్యాపార ప్రతినిధులమధ్య చర్చలు జరుగుతున్నాయని హంగేరీ మంత్రి తెల్పారు.

పూంచ్ ఉదంతం:

హెలికాప్టర్ కూలడానికి విద్రోహం కారణంకాదు

టెలిగ్రాఫ్ తీగెలకు తగులుకున్నందువల్ల ప్రమాదం జరిగినట్లు అనుమానం

న్యూఢిల్లీ, నవంబర్ 24:

పూంచ్ సమీపంలో హెలికాప్టర్‌కు ప్రమాదం ఎలా సంభవించిందో ఇంకా నిర్ధారణ కాకపోయినప్పటికీ విద్రోహకరచర్యే అందుకు కారణమని యెంచే అవకాశం కన్పించడంలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

"నేను గట్టిగా చెప్పలేనుగాని అయినా కొంతమంది, సహేతుకతలేనిదే ఆరోపణలు చెయ్యరాదు" అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

శుక్రవారంనాడు హెలికాప్టర్‌కు సంభవించిన ప్రమాదంలో భారత పదాతి దళానికి చెందిన ఐదుగురు సీనియర్ అధికారులు మరణించిన విషయం మీకందే వివరించారు.

శ్రీ నెహ్రూ ఇంకా యిలా అన్నారు:

"హెలికాప్టర్ టెలిగ్రాఫ్ తీగలో చిక్కుకొన్నట్టుగా తోస్తున్నది. వివరాలు తెలియదు. దిగువగా వెడుతున్నప్పుడుకాని, వేగంగా వెడుతున్నప్పుడుకాని తీగెలకు ఎందుకు తగలాలో తెలియకుండావుంది. అయినా అట్టిది జరిగిందిట.

"సైన్యాధికారుల దేహాలు తెగనడివున్న దృశ్యం హృదయ విదారకమైనది. ఒకరి శిరస్సులో ఒకభాగం దేహంనుంచి విడిపోయివున్నది. అది ఎట్లా జరిగిందో అనూహ్యం. సైన్యాధికారులు మృతి మనకు పెద్ద లోపం కలిగించింది.

"సేనానుల మృతి, ఎయిర్‌వైస్ మార్షల్ మృతి దేశానికి తీరనిష్టం.

"ఎయిర్‌వైస్ మార్షల్ పింటో యువకుడు. ఆయన దేశానికి దీర్ఘకాలంపాటు ఎంతో వినియోగపడేవారు. ఆయన మరణించడం మనకు దెబ్బ; విచారకరం."

రక్షణ బలాధికారుల మృతికి తీరని విచారాన్ని పార్టీ ప్రకటించింది.

అంతరిక్ష న్యాయ నియమావళి

సమితి సంఘం ఏకగ్రీవ మోదం

సమితి కార్యాలయం, నవంబరు 24: అమెరికా, రష్యా సమష్టిగా రచించిన అంతరిక్ష న్యాయ నియమావళిని నవంబరు 22 వ తేదీన సమితి అంతరిక్ష వ్యవహారాలసంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే ప్రారంభంలో భారతప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి తోసహా తటస్థరాజ్య ప్రతినిధులంతా అంతరిక్షాన్ని శాంతియుత కార్యాలకు మాత్రమే వినియోగించాలనే షరతును నియమావళిలో ఉదహరించనందుకు అభ్యంతరాలను, విచారాన్ని తెల్పారు.

నియమావళిలో తొమ్మిది అంశాలున్నాయి. ఇప్పుడు దీనిని సర్వసభ్య సమావేశం తాలుకు ప్రధాన రాజకీయసంఘం పరిశీలనకు, ఆమోదానికి పంపిస్తారు.

ప్రైవేటురంగంలో రక్షణ పరిశ్రమలు

టి. టి. కే. ఆలోచన

న్యూఢిల్లీ, నవంబరు 25: దేశరక్షణ అవసరాలకు కావలసిన సామగ్రులను కొంతవరకు ప్రైవేటురంగంలో ఉత్పత్తి అయ్యేందుకు వీలుగా, ఆ రంగంలో కొత్తపరిశ్రమం స్థాపనకుగాను అనుమతించవలసిన అగత్యాన్నిగూర్చి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇట్లా చేసినందువల్ల రక్షణబడ్జెట్‌కు సంబంధించిన భారం కొంతవరకు తగ్గవచ్చునని భావించబడుతున్నది. (ఎ. పి. ఏ)

కెనడి హంతకుడు ఆస్వాల్డ్ హత్య

పోలీసుకార్యాలయ ఆవరణలో నైట్‌క్లబ్ యజమాని సాహసకృత్యం

డల్లాస్, నవంబర్ 25:

అధ్యక్షుడు కెనెడీని హత్యచేసినట్టు ఆరోపించబడిన ఆస్వాల్డ్‌ను జాక్ రూబీ అనే అతను పిస్తోలుతో కాల్చి చంపివేశాడు.

ఆస్వాల్డ్ పోలీసు అధీనంలో ఉండిగానే ఇది జరిగింది. జాక్వీలిన్ కెనెడీని చూస్తే తనకు చాలా జాలివేసిందనీ, నిందితుని విచారణలో పాల్గొనవలసిన బాధ ఆమెకు లేకుండా చేయటానికే తానిట్లా చేశాననీ రూబీ పోలీసులకు చెప్పాడట. రూబీ ఒక పోలీసువానినైనకూడా పిస్తోలు కాల్చి గాయపరిచాడట.

ఈ రూబీ డల్లాస్ నగర కారాగారానికి సమీపంలో ఒక 'స్ట్రిప్‌టీజ్' క్లబ్బు నడుపుతున్నాడట. వయస్సు 50 ఏండ్లు.

పోలీసులు ఆస్వాల్డ్‌ను నగర కారాగారం నుంచి జిల్లా జైలుకు తీసుకువెళ్లేందుకు ఏర్పాటుచేశారు. ఈ సంగతి ఎవరికీ తెలియకుండా ఎంతో జాగ్రత్త తీసుకొన్నారు. డిటెక్టివులనూ, పత్రికా విలేఖరులనూ, టెలివిజన్ గ్రాహకులనూ మాత్రం రానివ్వలేదు.

వారంతా ఒకచోట నిల్చొని వుండగా, పోలీసులు ఆస్వాల్డ్‌ను తీసుకువచ్చి, సాయుధశకటంలో ఎక్కించటానికి వారి ముందునుంచి తీసుకు వెడుతూండగా రూబీజాక్ చటాలున డిటెక్టివుల వెనకనుంచి, ఒకప్రతికా విలేఖరి ప్రక్కకు వచ్చి నిలబడి, మోకాళ్ళమీదికివంగి, ఆస్వాల్డ్ పొట్టకు గురిపెట్టి పిస్తోలును కాల్చాడు. పిస్తోలుకూ అతని పొట్టకూ మధ్య ఒకలడుగు కంటే ఎక్కువ ఎడంలేదు. ఆస్వాల్డ్ అక్కడే కూలబడిపోయాడు.

అతన్ని వెంటనే, అధ్యక్షుడు కెనెడీని తీసుకుపోయిన పార్క్‌లాండ్ ఆస్పత్రికి తీసుకుపోయారు. అత్యవసరమైన ఆపరేషన్ చేసి నెత్తురు ఎక్కించి, గుండెకాయకు మూడిన చేతిరుగని ఆస్వాల్డ్ బ్రతకలేదు. గుండు దెబ్బతిన్న 2 గంటలకు కళ్లుమూశాడు.

పోలీసులు, డిటెక్టివులు రూబీని పట్టుకొన్నారు. దరిమిలాను అతనిపై ఆస్వాల్డ్‌ను హత్యచేసిన నేరం ఆరోపించబడింది.

ఆస్వాల్డ్‌ను పట్టుకొని దర్యాప్తు ప్రారంభించినప్పటినుంచీ అతడు పోలీసులతో, ఈ కేసు వార్తలను సేకరించే విలేఖరులతో కలిసి తిరగటం ఆరంభించాడట. అవిధంగానే అతడు అన్ని జాగ్రత్తలు తీసుకొన్న అక్కడికి చేరగలిగాడని భావిస్తున్నారు. అతను గడిచే 'కేసెల్ క్లబ్'కు వచ్చి చూసిపోయాడని అతడు డిటెక్టివులనూ, పత్రికావిలేఖరులనూ పలుసార్లు అడ్డగించాడట.

అస్వాల్డ్ కాల్చి చంపాడన్న వార్త విని డైట్‌పవుస్‌లోని వారు దిగ్భ్రాంతి చెందారు. వారెవరూ టెలివిజన్‌లో ఆదృశ్యాన్ని చూడనందున ఒక పెద్ద నగరం పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో అటువంటిది జరుగుతుందా అన్న అనుమానంతో మొదట అనలు ఈ విషయాన్నివారెవరూ నమ్మలేదు. డల్లాస్ అధికారులకు టెలిఫోన్ చేసి సంగతి వివరంగా తెలుసుకొన్నారు.

ఢిల్లీ సమీపంలో జరిగిన "శిక్షణ" సైనిక విన్యాసాలలో పాల్గొన్న అమెరికా విమాన దళాధికారి కల్నల్ ఫ్రాంక్లిన్ హెచ్. స్కాట్.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యవహారాలపై 211 ప్రశ్నలు

స్థానిక సిండికేట్ సమావేశం నిర్ణయం: డిప్యూటీ రిజిస్ట్రార్ నియామకం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 25: ఆంధ్రవిశ్వవిద్యాలయం వ్యవహారాలగూర్చి అందిన 211 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేవిషయమై ఒకనిర్ణయం చేసేనిమిత్తం ఈ ప్రశ్నలను స్థానిక సిండికేట్ కమిటీకి సంపేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయం సిండికేట్ నిర్ణయించింది.

సిండికేట్‌కు అందిన ప్రశ్నలకు సమాధానము యివ్వవలసివుంది.

ఈ సందర్భంగా నిన్న జరిగిన సిండికేట్ సమావేశానికి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ ఎ. ఎల్. నారాయణ అధ్యక్షత వహించారు.

డిశంబర్ 6 వ తేదీన జరగనున్న సెనేట్ సమావేశంలో ప్రశ్నలు వేయటాన్ని, వాటికి సమాధానాలను యివ్వటాన్ని అనుమతించే విషయమైగూడా నిర్ణయం తీసుకునేందుకుగాను కూడా ప్రశ్నార్థిని సిండికేట్ స్థానిక సిండికేట్ కమిటీకి పంప నిర్ణయించుకున్నది. కొద్దివ్యవధి మాత్రమే వున్నప్పట్టికీ ముఖ్యమైన కొన్ని ప్రశ్నలగూర్చి మాత్రమే చర్చించడమవుతుందని తెలుస్తున్నది.

స్నాతకోత్సవమందిర నిర్మాణానికిగాను ప్రభుత్వమునుండి మరికొంత ఆర్థికసహాయాన్ని కోరేందుకు సిండికేట్ నిర్ణయించుకొన్నది.

నిన్నటి సమావేశంలో పరిపాలనానుభవము గల బాగా చదువుకొన్న వ్యక్తిని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమించాలన్న విషయమై చర్చజరిగింది. ప్రస్తుతపు రిజిస్ట్రార్ డిశంబరు 18 న రిటైరు కానున్నారు.

డిప్యూటీ రిజిస్ట్రార్

డా॥ రామదాస్‌ను డిప్యూటీ రిజిస్ట్రార్‌గా

విశ్వవిద్యాలయం సిండికేట్ సమావేశంలో న్యూక్లియర్ ఫిజిక్స్ ప్రొఫెసరు శ్రీ జ్ఞానానందస్వామి నియామకాన్ని 1964 మార్చి వరకు పొడిగించడమైనది.

మెడికల్ రిజిస్ట్రేషన్
మరల ప్రారంభించబడినది
GOVT. OF WEST BENGAL
మెడికల్ రిజిస్ట్రేషన్ మా ద్వారా నిలిపివేయబడి పిదప మరల ప్రారంభించబడినది. రిజిస్ట్రేషన్ రు 2/- మాత్రమే. వివరాలకు డా॥ వి. వి. రావు & హనుమంతరావు RMP. 1767, మహాంతాళి శ్రీ టి. సిద్ధేశ్వరరావు.

జాగ్రత్త వహించండి!
మీరు మీ ఇంటిలో హోమియోపతి మూలికలను నిల్వచేయకపోతే, మీకు, మీ కుటుంబానికి, కలిగే ప్రమాదానికి మీరే బాధ్యులు.
INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

YOU HAVE LABOURED SO HARD- why let insects and pests rob you of the fruits?

You have taken pains to obtain good seeds, you have laboured hard, ploughing, tilling, irrigating. Don't let insects and pests bring your toil to nothing. Millions of tons of food grains are lost to these pests every year. A little effort and a little expense can avoid this.

Spray your field with insecticide, it's so easy, effective and economical with a WASP Hand Sprayer. If you have a bigger field, use a Myers power sprayer.

Wasp
SPRAY PUMPS
WATER SUPPLY SPECIALISTS PVT. LTD.
330, Thambu Chetty St., Madras-1.
Hyderabad Depot: 2670-74, Ghasmundy Road, Secunderabad (A. P.)

"కొంటంసేపు పని చేస్తేనే అలసిపోతున్నావా?"



ఇప్పుడింకే మాత్రము కాదు!

ఎందుచేతనంటే నేను ప్రతి దినము రెండు కప్పుల బోర్న్ - విటా తీసుకుంటాను. అది నాకు ఎక్కువ వుత్సాహాన్ని ఇస్తోంది. అందువలన ఇప్పుడు ఆఫీసు పని సరిగ్గా వేళకు అవుతోంది.

BOURN-VITA
బలము మరియు శక్తి కోసం





తయారు చేయువారు:
Cadbury's

గంటల పంచాంగం

శ్రీ శోభకృతు సం॥ నిజ కార్తిక మార్గశీర్ష (యుగళి) శుద్ధ దశమి 1963 నవంబరు 26 మంగళవారం మ॥ దశమి రా. 10-11; తూర్యాభాద్ర ప. 10-15; వర్జ్యం సా. 7-15 ల 8-47 కు. బహుళాదశ నవంబరు 28 బుధవారం మ॥ ఏకాదశ సా. 7-37; ఉ. భా. ప. 8-44; వర్జ్యం సా. 7-41 ల 9-8 కు.

ఆంధ్రపత్రిక

ఉత్తరేయని యొసరించిన
సదరన్ యూరియము తన మనంబునకగు దా
వారులకు నవి సేయకునికి
సదాలుణము వరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ నిజ కార్తిక మార్గశీర్ష (యుగళి) శుద్ధ దశమి మంగళవారం

జాన్సన్ బాధ్యత

కెనెడీ అనంతరం అమెరికా అధ్యక్షపదవి స్వీకరించిన లిండన్ బి. జాన్సన్ ఇంతవరకూ కెనెడీ గుర్తాంతించి అనుసరించిన విధానాలనే కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. కెనెడీ హత్యానంతరం అమెరికా విధానాలలో ఏమైనా మార్పు వస్తుందేమో నమ్మకున్న వారి భయసందేహాలు ఈ హామీతో కొంత తొలగి వుండవచ్చు. అయితే ఇంకా అసంపూర్తిగా ఉన్న కెనెడీ విధానాలు సంపూర్ణంగా ఫలదాయకమవడమన్నది, వాటిని కొనసాగించదలచినవారి శక్తి సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది.

కెనెడీ, అమెరికా అధ్యక్షపీఠాన్నలంకరించిన కొద్దిమంది మహానాయకులలో ఒకరు. ఆయన రూపొందించిన జాతీయ అంతర్జాతీయ విధానాలలో, ఉపజ్ఞ, సాహసం, కారుణ్యం, దూరదృష్టి, మొదలగు ఉజ్వల లక్షణాలన్నీ స్పష్టంగా కన్పిస్తాయి. ఆదర్శాలను యదార్థ పరిస్థితులతో సమన్వయించి, తాను సంకల్పించిన విధానాలకు ఒక లక్ష్యాన్ని పరమార్థాన్ని నిర్దేశించడం, ఏది ఏమైనానరే, ఆ పరమార్థాన్ని సాధించాలన్న కృతనిశ్చయంతో వ్యవహరించడం ఆయనలోగల విశిష్టత.

దేశంలో ఆయన తలపెట్టిన విధానాలన్నింటిలోకి ఉదాత్తమైనది అమెరికన్ నీగ్రోలకు, అమెరికన్ ప్రజలందరితోపాటు సమానపౌరస్వత్వాలు కల్పించాలన్న విధానం. దాదాపు వంద వత్సరాల క్రితం అబ్రహాం లింకన్ శాంతివరకు సాధించివదలిన పని కొనసాగించాలన్నా, అమెరికన్ జాత్యహంకారులపై ఆనాడు లింకన్ ప్రారంభించిన సంగ్రామాన్ని పరిసమాప్తం చేయాలన్నా సామాన్యమైనది కాదు. ఈ నందవత్సరాలలో ఎందరెందరో మహామహులనుకున్న వారు అధ్యక్షులైనప్పటికీ, వారు చేయలేపనికి శ్రీ కెనెడీ పూనుకున్నారంటే, ఆయన సాహసమంతటిదో ఊహించవచ్చు. వ్యక్తిలో సర్వసమానపులు సమాన మేనన్న పవిత్ర ఆదర్శాన్ని అమెరికా ప్రభోధించడమేగాక ఆచరిస్తున్నదనికూడా బుజువు పరచాలన్న తహతహ ఆయనను ఈ సాహసానికి పురికొల్పింది. చివరకు ఈ మహాకార్యం లింకన్ ఏ లెనే అశ్మబలిదానంతో ఫలియవలసి రావడం విధివైపరీత్యం.

అంతర్జాతీయ రంగంలో, ప్రజల స్వాతంత్ర్యాన్ని ప్రపంచ శాంతిని కాపాడ లన్నదే కెనెడీ విధానాల లక్ష్యం. నిరుడు భారతదేశంపై చైనా దురాక్రమణ జరిపినప్పుడు అడిగినదే తడవుగా సహాయం పంపడం, దురాక్రమణ ప్రతిఘటనలో దృఢంగా నిలుస్తామని హామీ ఇవ్వడం, భారత స్వాతంత్ర్యాన్ని రక్షించాలని, శాంతికి విఘాతం రాకుండా నివారించాలనే; సర్వరాజ్యాలు యథేచ్ఛగా తమ ఇష్టం వచ్చిన విధానాన్ని అనుసరించవచ్చునన్న ఆయన ఉదారవైఖరివల్లనే తటస్థ రాజ్యాలను అమెరికా మన్నించడం, ఆ రాజ్యాలలో పెద్దగా భారతదేశాన్ని గౌరవించడం నేర్చుకుంది.

ఈ అన్నింటికన్నా, ప్రపంచానికి కెనెడీవల్ల కలిగిన మహోపకారం, ఉద్రిక్తతలు తగ్గిపోయి శాంతి సాధ్యమనన్న నమ్మకం కుదరడం. క్యూబా విషయంలో రష్యా నెదుర్కొని యుద్ధానికిసిద్ధమైనవడంలోనూ, అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై, దేశంలో కరుడుగట్టిన మిత్రవాదుల నెదుర్కొని సంధి సాధించడంలోనూ, అమెరికా ఆశయమేమిటో విదితం చేశారు

ఇలా వెనుకటి కశ్మలాన్ని కడిగివేసి, ప్రపంచంలో అమెరికా మూర్తిని తేజోమయ మొనర్చి, యువ అమెరికన్ తరానికి ప్రతీకగా నిలచిన కెనెడీని, ఆయన విధానాలను అనుసరించడమంటే తేలికగాదు. అందుకే కెనెడీలోగల విశిష్ట లక్షణాలు జాన్సన్‌లో ఉన్నాయా? ఆయన ఎంతవరకు కార్యం సాధించగలడని అనుమానించడం కద్దు. అయితే పూర్వం రూజ్‌వెల్టు చనిపోయిన తరువాత ట్రూమన్ విషయంలో కూడా ఇలాంటి అనుమానాలే కలిగాయన్న సంగతిమరువరాదు. కెనెడీ అంతటి మహోజ్వల నాయకుడుగాకపోయినా, జాన్సన్ చిత్తశుద్ధి, సంకల్పబలం, విశేషించి అమెరికన్ రాజకీయాలలో దీర్ఘానుభవంగల వ్యక్తి తాను నీగ్రో విద్వేషం గల దక్షిణ రాష్ట్రాలకు చెందినవాడైనప్పటికీ నీగ్రోలకు పౌరహక్కుల నివ్వడం అవసరమన్న నమ్మకం గలవ్యక్తి. సర్వప్రజల స్వేచ్ఛను గురించి ఆయన చేసిన ప్రసంగాలే గాక లోగడ నీగ్రోల బిల్లు తయారు చేయడానికి 37 మంగళ్ళు రాత్రిళ్ళు తన కార్యాలయంలో నిర్విరామంగా పనిచేయడం ఇందుకు నదర్శనం.

దేశంలో సర్వ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడానికి, ప్రపంచంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాల పరిరక్షణకు సుస్థిరమైన శాంతి సాధించడానికి అమెరికా అనుసరించాల్సిన మార్గాలేమిటో కీ॥ శే॥ కెనెడీ నిర్దేశించిపోయాడు. కృతనిశ్చయంతో ఆ మార్గాలను అనుసరిస్తూ నీగ్రోల పౌరస్వత్వాల బిల్లును చట్టంగా రూపొందించడం, కమ్యూనిస్టు చైనా సామ్రాజ్య కాంక్షకు ఆసియాలో రాజ్యాలు బలియై పోకుండా నివారించడం, రష్యాతో ఇప్పుడు మెరగవుతున్న సంబంధాలను వృద్ధిపరచి మానవజాతికి యుద్ధభయాన్ని పూర్తిగా నిర్మూలించడం జాన్సన్ కర్తవ్యం. తన అనుభవాన్ని శక్తిసామర్థ్యాలను వినియోగించి ప్రపంచం తన పై పెట్టుకున్న ఆశలను సఫలం చేయగలరని ఆశిస్తున్నారు.

అమెరికాలో
అధ్యక్షులు; హత్యలు

అమెరికావంటి నవీనజాతిదేశంలో, అధునిక యంత్రాల సహాయం, పోలీసు కట్టుదిట్టాలు అధికంగావుండే పరిస్థితులలో అధ్యక్షుని హత్య జరుగుతుందనేది నమ్మడానికి వీలుపడదు. అయినా అది కూడా అక్కడ సంభవమని అధ్యక్షుడు కెనెడీ హత్య ధృవపరచింది.

గత ముప్పదేళ్లలోపు అధ్యక్షుడు కెనెడీ హత్యా ప్రయత్నాలు జరగకపోలేదు: అయనను కాల్చివేయాలనని పెద్దగా ఎంచినందుకు 33 ఏళ్ల వయస్సుగల మాజీ-సైనికుడు వాల్టర్ విల్లింగ్‌హోంకు గత మేనెలలో ఒక ఏడాది జైలుశిక్ష విధించారు. గత ఏడాది అక్టోబర్‌లో బాల్టిమోర్‌నగరంలో ఒక జాంగురు గొంతు మనిషి బాల్టిమోర్ న్యూస్‌పోస్టు పత్రికకు ఫోనుచేసి నగరంలో జరగనున్న ఒక రాజకీయసభలో అధ్యక్షుడు కెనెడీని కాల్చివేయగలనని హెచ్చరించినట్టు ఆపత్రిక ప్రకటించింది. 1961 లో కూడా కాస్ట్రో(క్యూబా) అనుయాయి, పిల్చిఅనుచరులో కొంతకాలం వున్న ఒకవ్యక్తి కూడా కెనెడీని కాల్చివేయగలనని బెదిరించాడు. 1960 డిశంబరులో ఫ్లారిడా లోని పామ్‌బీచ్‌లో కెనెడీ (అప్పుడే అధ్యక్షులుగా ఎన్నికైనారు) ఇంటిముందు ఏడు డైనమైటులువున్న కారులో ఒకవ్యక్తి నిలబడ్డాడట అతనుగూడా కెనెడీ హత్యకు తలపెట్టాడు. కాని, శ్రీమతి కెనెడీ కారణంగా ఆవమారం

ఒక విలేఖరి

అప్పుడు తప్పిపోట్టు అమెరికా సి. ఐ. డి. శాఖ మాజీ అధికారి జె. ఇ. లగ్‌మన్ 1961 లో వ్రాసిన పుస్తకంలో వెల్లడించారు.

శ్రీ కెనెడి సలహాసు అధికారులు పాటించకుండా వున్నట్టయితే రల్లాస్‌లో జరిగిన హత్యా ప్రయత్నం కూడా విఫలమయ్యేదే. అధ్యక్షులకురుకు ప్రత్యేకమైన రక్షణ కవచం తగిలిస్తారు. దానికి గుండు ధెబ్బలు తగిలినా, అది చెదిరిపోయి, కవచం లోపలవున్నవారికి ప్రమాదం రాకుండాచేస్తుంది. కాని డల్లాస్‌లో అధ్యక్షుడు కెనెడీ తాను ప్రయాణంచేసే కారుకు ఆ కవచం తగిలించనందున్న నూతన చేతారట, అందువల్లనే ఆయన నుభంగా గుండెదెబ్బకు గురి అయ్యారు.

హత్యచేయబడిన అధ్యక్షులలో నాల్గవ పెద్ద శ్రీ కెనెడీ. పదవిలో మరణించిన అధ్యక్షులలో రెండవవాడు శ్రీ కె. డి. మొదటివారు శ్రీ ఫ్రాంక్లిన్ డిలానో రూజ్వెల్టు 1945 ఏప్రిల్‌లో మెదడులోనొక రక్తనాళంచిట్లి నందున జార్జియాలోని వారమ్‌స్ప్రింగ్స్‌లో మరణించారు.

హత్యచేయబడిన అధ్యక్షులలో మొదటివాడు అబ్రహాంలింకన్. 1865 లో ఆయన కత్తిపోటుకు గురి అయ్యారు. అధ్యక్షుడు గార్ఫీల్డుకూడా 1881లో హత్యచేయబడ్డారు. అప్పటికి ఆయన అధ్యక్షపదవిని అంకితంచేసి ఆరునెలలుమాత్రమే. తుపాకిగుండ్లకు బలి అయిన నాల్గవఅధ్యక్షుడు మెకన్లీ(1901).

అమెరికా అధ్యక్షుల హత్యలకు, వారు ఎన్నికైన నాటిగ్రహాలకు సంబంధంకలదనిపిస్తున్న నిదర్శనలుకూడా కొన్ని కనిపిస్తున్నవి. అంతే కాదు. ప్రతి ఇరవై సంవత్సరాలకు ఒక అధ్యక్షుడు చొప్పున మొత్తం ఏడుగురు అధ్యక్షులు: గత 123 సంవత్సరాలలోను మరణించారు. వివరాలు ఇవి:—

గ్రహాల మార్పు	అధ్యక్షుడు	మరణకాలం
1842 జనవరి 26	హారిసన్	1841 ఏప్రిల్ 4
1861 అక్టోబర్ 21	లింకన్	1861 ఏప్రిల్ 14
1881 ఏప్రిల్ 18	గార్ఫీల్డ్	1881 సెప్టెంబర్ 19
1901 నవంబర్ 28	మెకన్లీ	1901 సెప్టెంబర్ 6
1921 సెప్టెంబర్ 9	హార్డింజ్	1923 ఆగస్టు 2
1941 ఫిబ్రవరి 15	రూజ్వెల్టు	1945 ఏప్రిల్ 12
1961 ఫిబ్రవరి ...	కెనెడీ	1963 నవంబర్ 21

విలియం హెన్రీ హారిసన్ (1840) అబ్రహాంలింకన్(1860) జమ్మురి గ్రాంట్(1880) విలియం మెకెన్లీ (1900) వారెన్ జి హార్డింజ్ (1920) ఫ్రాంక్లిన్ డి. రూజ్వెల్టు (1940) జాన్ ఎఫ్ కెనెడీ (1960) దీనిని బట్టి "సున్నా" ఎలిగిన సంవత్సరంలో ఎన్నికైన అధ్యక్షులు మరణిస్తూ వున్నారని భయపడుతూ వుంది.

అంటేగాడు 1842నుంచిచూస్తే శని-గురు గ్రహాల మార్పు, సంయోగ ప్రభావంకూడా అమెరికా అధ్యక్షులమీద వున్నదనిపిస్తున్నది. శ్రీ కెనెడీ అధ్యక్షుడైన తర్వాత 1961 ఫిబ్రవరి 19న ఈ గ్రహాల సంయోగం సంభవించింది; గ్రహచారిత్య మరణవాత పడిన అధ్యక్షుల వివరాలు ఇవి;

కేవలం గ్రహబలం కాకపోతే, శ్రీ కెనెడీ ఆ శుక్రవారంనాడే ఎందుకు మరణించాలి. ఆ శుక్రవారం అంటే—సోక్రటీస్ విషపానం చేసినరోజు అది. క్రీస్తును శిలువేసిన దుర్దినమది. మహాత్మాగాంధీ రివాల్వరు గుండుకు బలి అయినది, మహమ్మద్ ప్రవక్త మరణించినది కూడా శుక్రవారం నాడే.

ఒక్కొక్కరి జన్మప్రభావం కూడా వారి కుటుంబంమీద పనిచేస్తున్నదన్న నమ్మకం చాలామందికి వుంది, కెనెడీ కుమారుడు జూనియర్ కెనెడీ స్థితికూడా అలాగేవుంది. ఇది ఆ బాలుని మూడవ జన్మదినం. కాని అది తండ్రి కెనెడీ అంత్యక్రియలు జరిగేరోజు. అమెరికా జాతికి సంతాపదినంకూడాఅదే. 1960 లో ఆ బాలుడు జన్మించాడు. తండ్రి అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. అయినా తల్లి జాక్వెలైన్‌కి ఆపరేషన్‌చేసి ఈ బిడ్డను బ్రతికించవలసివచ్చింది.

బోస్టన్ నగరంలో కెనెడీల కుటుంబం ధనవంతమైనది. ప్రతిష్ఠ, పలుకుబడి కలిగినది. కాని చలాకాలంగా ఆ కుటుంబానికి సుఖంలేకుండాపోయింది. కెనెడీ అగ్రజుడు జోసెఫ్ 1944 లో నౌకాదళంలో బ్రిటన్ నుంచి యూరపు వెడుతూ మరణించాడు. చెల్లెలు (కాథలీన్) భర్త హార్టింగ్టన్ ప్రాంసు యుద్ధరంగంలో మరణించాడు. 1948 లో జరిగిన విమాన ప్రమాదంలో మరొకరు మరణించింది. మరొక చెల్లెలు (రోజ్‌మేరీ) పెక్కు సంవత్సరాలుగా పిచ్చి ఆసుపత్రిలో వుంది.

కెనెడీకి ముందుగా ఆడపిల్ల పుట్టింది. తత్పూర్వ ఇద్దరు పిల్లలు వెలువ నిండకుండే మరణించారు. కిందటి ఆగస్టులో పుట్టిన బిడ్డకూడా రెండురోజులు జీవించాడు. అపరేషన్‌చేసి తల్లిని కాపాడవలసి వచ్చింది.

1961 డిశంబర్‌లో కెనెడీ తండ్రికి పక్షవాతంవచ్చింది. చేటికే ఆయన సరిగా నడవలేదు; మాట్లాడలేదు. ఆస్థితిలోవున్న ఆ వృద్ధుడు కుటుంబ పెద్ద. అమెరికా అధ్యక్షుడైన తన కుమారుని హత్య వార్తనుకూడా వినవలసి వచ్చింది.

హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన సైన్యాధికారులు

మేజర్ జనరల్ నానావతి

వైస్-మార్షల్ పింటో



లెఫ్టినెంట్ జనరల్ దౌలత్ సింగ్

లెఫ్టినెంట్ జనరల్ బిర్కంసింగ్

బ్రిగేడియర్ ఎస్. ఆర్. ఓబెరాయ్

వైట్ హౌసులో కెనెడీ భౌతికకాయం

వాషింగ్టన్, నవంబర్ 24:

వైట్‌హౌస్‌లోని తూర్పువైపు గదిలో శ్రీ కెనెడీ భౌతికకాయాన్ని నిన్న ఉదయం నుంచి ఉంచారు. సుమారు మూడు సంవత్సరాల క్రితం అధ్యక్షపదవిని స్వీకరించిన దరిమిలా ఆయన ఏ మార్గంగుండా వైట్‌హౌస్‌లో ప్రవేశించారో, ఆమార్గంగుండానే శవపేటిక ఆయన భౌతికదేహాన్ని తీసుకువెళ్లారు. కాపిటల్‌హిల్ తక్కటకు రెండు మైళ్లు దూరాగుంది.

శ్రీ కెనెడీ అంగడు అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు నవిధ్యుక్తుడు దత్తుంగా మారుకుంటింది. శవపేటి నీడుచ్చి అనంతో కిటకిట రాడిన ప్రశాంతంగా ఉన్నాయి. ఏడు అశ్వాలు పూన్చబడిన శకటం పెన్‌సిల్వేనియా, కాన్‌స్టిట్యూషన్ ఎవెన్యూగుండా వస్తున్నప్పుడు దవ్వంత్రమౌత, శకటం వెంటఉన్న సైనిక సిబ్బంది అడుగుల నప్పడిచప్పు మరుమీ వినిపించేదు.

ఊరేగింపుకు ముందుభాగాన వాషింగ్టన్ నగర పోలీసుదళం ఒకటిడింది. దానివెనుక వాషింగ్టన్ సైనిక బల్లాలదిళ్ళ మేజర్-జనరల్ ఫిలిప్ సి. నేల్ ఉన్నారు. ఆయన వెనుకగా త్రిదళాలకు చెందిన దస్త్రాల వాద్యబృందం నడవింది:

శ్రీ॥ శ్రీ॥ కెనెడీ యుద్ధకాలంలో నౌకాబలంలో లెఫ్టినెంట్‌గా పనిచేసినందుకు స్మారక చిహ్నంగా దాసికుంబళం ఒకటి దస్త్రాల వాద్యబృందం వెనుక వెళ్లింది. దానివెనుక త్రిదళ బలాల అధిపతులు, కోస్తా రక్షకదళం అధికారి నడిచారు. ఆపరిదాత అధ్యక్షుని భౌతికకాయం, బండాలలో పాల్గొనబడిన శవపేటికను తెల్లగుర్రాలు లాగుచున్నవి. వివిధ దేశాధిపతుల ఆగమనం

శ్రీ॥ శ్రీ॥ జాన్ ఫిట్జిరాల్డ్ కెనెడీ అమెరికాప్రజలలోపాటు మన కడపటి శ్రద్ధాంజలి సమర్పించేనిమిత్తం అన్ని ఖండాల నుంచి రాకుమారులు, అధ్యక్షులు, ప్రధాన మంత్రులు నేడు ఇక్కడకు వస్తున్నారు.

రేపు వాషింగ్టన్‌లోని సెయింట్‌మాథ్యూస్ కెథెడ్రల్‌లో ప్రభుత్వ లాంఛనాలతో శ్రీ కెనెడీ భౌతికదేహానికి అంత్యక్రియలు జరుగుతాయి. ఆ తరువాత ఆయన కుటుంబం కోరినట్టుగా ఆ కళేబరాన్ని అర్లింగ్టన్ జాతీయ స్మశానవాటికలో సమాధిచేస్తారు.

ఈ స్మశానవాటిక రాజధాని సమీపంలోని ఒక పర్వతం పార్శ్వభాగాన ఉన్నది. పలువురు సైనికాధికారులు, రాజనీతిజ్ఞులు ఇక్కడే శాశ్వతంగా నిద్రాంపిందారు. అమెరికా అధ్యక్షులలో మరొక్కరు మాత్రమే—విలియం హోవార్డ్ టాఫ్ట్—ఇక్కడ సమాధి చెయ్యబడ్డారు.

ఢిల్లీలో ప్రార్థన కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 24: అధ్యక్షుడు శ్రీ కెనెడీ అంత్యక్రియలకోసం రేపు ఉదయం ఇక్కడ అమెరికా రాయబారి కార్యాలయంలో ఏర్పాటుకానున్న ప్రార్థన కార్యక్రమానికి రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ హాజరవుతారని ఈనాడు అధికారికంగా ప్రకటించారు.

విదేశీ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, లాంఛన వ్యవహారాల ప్రధాన ఉద్యోగి శ్రీ ఎస్. కె. జేనర్జీ, కేబినెట్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా, శ్రీమతి ఇందిరా గాంధీకూడా ప్రార్థన కార్యక్రమంలో పాల్గొంటారు. పలువురు పార్లమెంటు సభ్యులు సైతం ఈ కార్యక్రమానికి హాజరుకావచ్చు.

ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

కీ॥ శే॥ కెనెడీ స్మారకార్థంగా రేపు దేశమంతటా కేంద్రప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేస్తారని అధికారప్రకటన తెల్పుతోంది.

ప్రభుత్వ భవనాలమీద పతాకాలను అవనతంచేస్తారు.

అన్ని కార్యాలయాలూ రేపు మూసివేయబడుతుందని ఇప్పటికే ప్రభుత్వాలు కోరటం జరిగింది.

ప్రముఖులను అమెరికా పంపే యోచన విరమణ

రేపు అమెరికాలో జరుగనున్న కీ. శే. కెనెడీ అంత్యక్రియలకు హాజరయ్యేనిమిత్తం కొందరు ప్రముఖులను పంపేందుకు ఒక విమానం సమకూర్చే అవకాశం ఉన్నదా? అని భారత ప్రభుత్వం, ఎయిర్ ఇండియా సంస్థను విచారించినట్టు తెలిసింది.

అయితే ఇప్పుడు ఢిల్లీనుంచి బయలుదేరే నా కెనడూకూడా సరాలంలో అమెరికా చేరేలని వస్తున్నట్టయింది. ఆ సమాచారం ప్రధాన మంత్రికోసం అడిగారో, రాష్ట్రపతి కోసం అడిగారో తెల్పడానికి ఎయిర్ ఇండియా సంస్థ నిరాకరించింది.

ప్రధాని శ్రీ నెహ్రూ నేటి సాయంత్రం పార్లమెంటు కాంగ్రెసు పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, భారతదేశంనుంచి ఒక ప్రత్యేక దూతను పంపవలసిందిగా తమకు సూచించబడినట్టు చెప్పారనిలెసింది. ప్రధాన మంత్రి స్వయంగా హాజరుకావాలని ఒకసూచన వచ్చింది కాని, శ్రీ కెనెడీ అంత్యక్రియలు లేదో జరుగుతాయి కాబట్టి సకాలంలో ఆయన అమెరికా చేరటమనేది అసంభవం.

అందువల్లనే రాష్ట్రపతి ప్రత్యేక దూతగా శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను శ్రీ కెనెడీ అంత్యక్రియలకు హాజరు కావలసిందిగా అదేరించాలన్న నిర్ణయం జరిగింది. అమెరికాలోని భారత రాయబారికూడా ఆమె వెంట ఉంటారు.

కెనెడీ స్మారకార్థం సెలవు: మదరాసుప్రభుత్వం ప్రకటన

మదరాసు, నవంబరు 24: శ్రీ కెనెడీ కన్నుమూతకారణంగా సోమవారం—నవంబర్ 25 సెలవుదినంగా మదరాసు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ సోమవారంనాడు మూసివేయబడతాయి.

ఈ సందర్భంలో ఈ 25 వ్రమవారంనాడు విద్యాసంస్థలన్నింటినీ మూసివేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

"అధ్యక్షుడు జాన్‌సన్ పాకిస్తాన్ మిత్రుడు"

అయూబ్ ప్రకటన: గెరిల్లా బలం నిర్మాణంపై పాక్ అధ్యక్షుని వివరణ

రావల్పిండి, నవంబర్ 25:

అమెరికా కొత్త అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్‌సన్ పాకిస్తానకు మిత్రుడని, తనకు స్వయంగా మిత్రుడని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్ నిన్న ఇచ్చటకు రాగానే పత్రికా విలేఖరులతో అన్నారు.

"శ్రీ జాన్‌సన్ నుంచి అధ్యక్షుడు కాగానే నాకెట్టి అనుమానమూ లేదు. ఆయన రకుమంచి లోకజ్ఞానం వున్నవి అగుగాడా శ్రీ ఆయూబ్ అన్నారు.

[పాకిస్తాన్ పత్రికలలో అప్పుడే అమెరికా కొత్త అధ్యక్షుడికి భారతదేశంపై విరోధం ఏర్పడేట్టు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమైనాయి].

రావల్పిండి బయలుదేరబోతూ శ్రీ ఆయూబ్ ఖాన్ పాకిస్తాన్ గెరిల్లా బలాల నిర్మాణాన్ని గూర్చి లాహోర్‌లో ప్రసంగించారు. ఈ గెరిల్లాలను నిర్మించి, అతికీలక ప్రాంతాలలో వుంచుతామని చెప్పారు.

దేశంలో శక్తిమంతులకు అందరికీ సైనిక శిక్షణఇచ్చే విషయం గురించి ఇంకా ఆలోచనలు జరుగుతున్నాయని, త్వరలోనే ఆ ఆలోచనలు ఇరారు కాగలవని చెప్పారు. "గెరిల్లాలకు శిక్షణ ఇవ్వడం ఈ పథకంలో భాగమే. ఈబలం దేశాన్ని రక్షించగలదని అనుకుంటున్నాము" అన్నారు.

రావల్పిండి దిగినవెంటనే ఆయనను పత్రికా విలేఖరులు భారత-పాకిస్తాన్ ఉపఖండం విషయంలో అమెరికా విధానంలో ఇప్పుడు ఏమన్నా మార్పువస్తుందా అని గూడా అడిగారు "దానిగురించి నేను ఇప్పుడు ఏమీచెప్పలేను, అని శ్రీ ఆయూబ్ ప్రత్యుత్తరం ఇచ్చారు.,

చైనా-ఆఫ్ఘన్ పౌర విమాన ఒప్పందం

పెకింగ్, నవంబరు 25: చైనా—అఫ్ఘనిస్తాన్‌లు ఒక పౌరవిమాన ఒప్పందాన్ని కుదుర్చుకొని దానిమీద సంతకాలు చేసుకున్నట్లు అఫ్ఘన్ ఆంతరంగికశాఖామంత్రి డా. అబ్దుల్‌కెయూమ్ నిన్న ప్రకటించారు. ఆయన ఇప్పుడు పెకింగ్‌లో వున్నారు.

శ్రీ శంభుప్రసాద్

లండన్, నవంబరు 25: ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ కిలారి శంభుప్రసాద్ నిన్న ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు. డాక్టర్ వీరారెడ్డి, ఇతరమిత్రులు విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు.

విజయవాడ స్త్రీల కాలేజిలో కొత్తకోర్సులు

ప్రిన్సిపాల్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 23: ఈ పట్టణంలోని మేరీస్టెల్లా స్త్రీల కళాశాలలో హెల్త్‌సైన్స్, సోషల్‌వర్క్ కొత్తకోర్సులు ప్రారంభించ దలచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈ కళాశాల స్థాపనకు దోహదంచేసిన దాతలకు కృతజ్ఞత తెలుపుతూ, ఇంతవరకు కళాశాల భవననిర్మాణానికి రు 4 లక్షలు ఖర్చు అయిందని, ఎస్టిమేటవడం పూర్తి అయ్యాక రెండవబ్లాకుకు, హాస్టల్‌ను నిర్మించదలచామనికూడా ఆమె తెలియజేశారు.

ఈ కళాశాలకు స్థలం కొనేందుకు రు 1,73,390 లు నిధులు అభిమానులు, దీనికి రు 151900 లతో భూమిని కొన్నామని కళాశాలసంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ వివరించారు. తక్కిన ఖర్చులకోసం రు 1056 లను కళాశాలకు చెల్లించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతవహించారు. స్త్రీ విద్యాభివృద్ధికి దాతలు ఇచ్చిన విరాళాలను అభినందించారు.

డాక్టర్ పినిశెట్టి వేంకటేశ్వర రావు సందర్భోచిత వర్ణన చేశారు.

ఎన్నూరు కోస్తారోడ్డు

మదరాసు, నవంబరు 24: మదరాసుపట్టణ పెద్దలు అనుంచి ఎన్నూరుకు సముద్రతీరకోస్తా రోడ్డు వేసేపని త్వర త్వరగా సాగుతున్నదని నిర్మాణాల మంత్రి శ్రీ వి. రామయ్య క్రిందటి శనివారంనాడు శాసనసభ్యులతో చెప్పారు. రు 32 లక్షల ఖర్చుతో లూ రోడ్డును నిర్మించటానికి ప్రభుత్వం యిదివరకే అమోదించిందని ఆయన తెలియజేశారు

లేఖలు

కుటుంబ నియంత్రణ: ప్రభుత్వ కర్తవ్యం

ఆర్యా! ఇటీవల ఈవుద్యమము అన్నిరకాల ప్రతిఘటనలనూ ఎట్టుకొని ప్రణాళికలో ముఖ్యభాగముగా రూపొందినది. పెక్కు సంలనాపేక్షలేని వారనేకమంది నేడు స్వచ్ఛందంగా ఈ సద్వత్తు లాచరించి ఫలితము నొందుచున్నారు. కాని వీరిలో అనేకమంది విద్యా, వివేక, ఆర్థిక సంపన్నులు. వీ పుత్రమమైన సమముందుకు రావాలంటే పల్లెలలో నివసించు 100కి 80 మంది సామాన్యప్రజలకు ఆచరణయోగ్యమైన నాడు కాని దేశవ్యాప్తము కానేరదు.

6-7 గురు బిడ్డల తల్లితండ్రులకు దీని ఆవశ్యకతను శ్రద్ధగా విడమర్చి సమర్థతగా చెప్పగల కార్యకర్తలున్నట్లయితే వారిలో అధిక సంఖ్యాకులు నేడు తమ అంగీకారమును వెల్లడి చేయుటలేదు. మనకు పూర్వపుముగా వాసెక్టమీ (మగవారికి) ఆపరేషన్ చేయించుకొనుటకు ముందుకొస్తున్నారు. కాని అట్టివారిలో పెక్కుమంది తమ ఆర్థికస్థితి కారణముగా వెనకడుగువేస్తున్నారు.

ఈ ఆపరేషన్ తదుపరి పెద్ద విశ్రాంతి అవసరము లేకపోయినప్పటికీ కనీసము ఒక వారము లేక 10 రోజుల్లైనను ఎక్కువ శారీరకపరిశ్రమచేయుట శ్రేయస్కరము కాదు. సుమారు 2 నెలలవరకైనా మైథునాలు (లైంగిక కార్యకలాపాలు) కూడదు. బోత్తిగా కాయకష్టముమీద ఆధారపడు శ్రమజీవులకు ఈరెండు అవకాశములు కల్గించిన వారుపొందుగా ఈవుద్యమలాభమునుపొందుటకు ఉత్సాహపడుదురు. కుటుంబములో ఎక్కువ నుండి పురుషుని ఆదాయముపై ఆధారపడి జీవించుచున్నారు. వారి దినభత్యము రూ. 3 వుండవచ్చును. హైదరాబాదు, బెజవాడ లాంటి పట్టణాలలో ప్రతిదినము 4, 5 మైళ్ళు సైకిలుమీద పోయిరచ్చు కార్మికులకు బస్సులేక రిక్షాకు నెలకు 7-8 రూ. గగును. అనగా 10 రోజులకు ఆపోలము ఖర్చుక్రింద 30 రూ. లున్నూ, ప్రయాణ ఖర్చులు 15 రూ. లు మొత్తము 45 రూ. లు వారికి ధనరూపముగా తాత్కాలిక నష్టముగా భావింపబడుచున్నది. ఈ భయము వారికి పోగొట్టుట అవసరము.

ప్రభుత్వము శస్త్ర చికిత్యాలయ శకటముద్వారా, కొన్ని క్లినిక్కులలో ప్రత్యేకంగా సిబ్బందిని నేర్పాటుచేసి ద్వారా కొందరికి ఆపరేషన్లు వల్లెలో పట్టణములో నువిలముగా యించుచున్నారు. కానీ రెక్కాడినగాని డొక్కాడని కుటుంబము రెన్నో మనదేశములో కలవను నని విస్పంధయము. అట్టి స్థితిలో మనమీ ఖర్చుకు ప్రాముఖ్యత నివ్వవలెను. మదరాసు రాష్ట్రప్రభుత్వ మావద్దతి సమసరించి ఆపరేషన్ చేయించుకొన్న ప్రతివ్యక్తికీ 30 రూ. లు ఇస్తున్నారు. అందుల్ల పథకవర్తప్రణాళికను అమలుపరుచుటలో మద్రాసు రాష్ట్రము ముందంజవేసింది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడియున్నది. ఆంధ్

ఆస్వాల్డ్‌ను పట్టుకొన్న అద్భుత ఉదంతం

సినిమాహాలులోకూడ కొట్లాట

డల్లాస్; నవంబర్ 23: కెనెడిని, ఒక పోలీసును హత్యచేసినట్లు ఆరోపింపబడిన 24 సంవత్సరాల వయసుగల లీహార్వే ఆస్వాల్డ్‌ను గతరాత్రి పోలీసులు సత్వరామంగా 10 గంటల సేపు ప్రశ్నలువేసినపి సమాచారం లాగేందుకు ప్రయత్నించారు. నుదుట మొండిగా ఎదిరిస్తూ ఒకపారి, ఒక్కొక్కసారి బయపడుతూవున్న ఆతడు తాను పొంచుకుడు కానేకడని నొక్కి చెబుతున్నాడు. కెనెడిని కాని, పోలీసునుకాని చంపనేలేదని చెబుతున్నాడు.

నిన్నమధ్యాహ్నం కెనెడిహత్యజరిగినదాదాపు ఒక గంటసేపటికి ఆస్వాల్డ్‌ను సినిమాహాలులో అరెస్టుచేశారు. తర్వాత పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు తీసుకొనివెళ్ళారు. అచ్చటగు మిగూడినవిలేఖరులతో ఆస్వాల్డ్ గుసగుసలాడుతూ తాను పొంతకుట్ట కానేకాదన్నాడు.

ఆస్వాల్డ్ ఇద్దరు బిడ్డల తండ్రి. 1959 లో రష్యావెళ్ళి అక్కడే రష్యను యువతిని వివాహమాడి ఆదపాతోసహా నిరుడే తిరిగి వచ్చారు.

కెనెడి హత్య జరిగిన దాదాపు 45 నిమిషాలకు గస్తీ పోలీసు జె. డి. టిపిట్‌ను ఒకరు హత్యచేశారు. ఆతడికోసం ఒక సినిమాహాలు చుట్టుపట్ల పోలీసులు వెతుకుతున్నారు. చివరకు ఆతన్ని సినిమా హాలులోనే పోలీసులు అరెస్టుచేశారు. హాలులో ఒకరు వింతగా ప్రవర్తిస్తున్నాడని హుటాహుటి సమాచారం అందగానే పోలీసులువచ్చి అరెస్టుచేశారు.

స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12–25 కు పుస్తకాల షేల్ఫుపై బదవ అంతస్తు కిటికీనుంచి షాట్ శబ్దాలు వినవచ్చినవి. అదే క్షణానికి కెనెడి పరివారం కార్లలో ఆ మార్గంలోనే వెడుతున్నది. కెనెడి కనుక తనకారుకు పున్న ప్లాస్టిక్ టాపును వేసుకొనివుంటే మరణించి వుండేవారుకాదు. అందులోనుంచి రైఫిల్‌గుండ్లు తూరుకుపోయినా గురితప్పి ప్రక్కకు పోయేవి. ప్లాస్టిక్ తాకిడివల్ల తుపాకి గుండు ప్రక్కకు పోయివున్నమాట. వాతావరణం పొడిగా వున్నందున ప్లాస్టిక్ టాపువద్దని కెనెడియే అని మృత్యువుపాత పడినారు.

ఆస్త్రమినుంచి ఆయన భౌతికకాయాన్ని మరి కొద్దిసేపటికి తెస్తారనగా శ్రీమతి జాక్వెలిన్ కెనెడి తన భర్త పెదవులను చిరరిసారి ముద్దాడి, తన ఉంగరాన్ని భర్తవేలికి తొడిగింది. వాషింగ్టన్‌లో వీరి పిల్లలకు తండ్రి మరణవార్తను వెంటనే తెలుపలేదు. కెనెడి మరణవార్త వాషింగ్టన్‌నుంచి బయలుదేరి వచ్చినకుమారుడు జాన్ "టాటా" చెప్పాడు. సాధారణంగా ఆతడు, తండ్రి ఎప్పుడు వెళ్ళినా కంటె తడిపెట్టేవాడు. కాని ఇప్పుడు అలా చెయ్యలేదు.

కెనెడి కుటుంబ గాథ అలావుంటే లీ ఆస్వాల్డ్ భార్య రష్యనుయువతి మారీనా ఆస్వాల్డ్ తనభర్తపై హత్యానేరం మోపబడినందుకు దుఃఖిస్తున్నది. ఈమెకూడా ఇద్దరు ఆడపిల్లల తల్లి. రెండవపిల్ల ఆరు నెలల వయసుగల్గి పెద్దమ్మాయికిపదు సంవత్సరాలు.

ఆస్వాల్డ్ ఆరెస్టు ఉదంతంపై డిటెక్టివులు వివరించారు:

ఆస్వాల్డ్ పున్నుకాల చేర్‌హౌస్ బదవ అంతస్తులో వని చూస్తున్నప్పుడు ఆర్డ్లీలో అధ్యక్షునికోరు వెడుతున్నది. తోటివాడు "ఆస్వాల్డ్, మనంవెళ్ళి అధ్యక్షుడు కెనెడిని చూద్దాము" అని అన్నారు. "లేదు. నీవు క్రిందకు వెళ్ళి ఎలక్ట్రిక్ లిఫ్టును పైకివంపు" అని ఆస్వాల్డ్ అన్నారు. "ఆ వెంటనే వెబ్బులు వినవచ్చినవి. చేర్‌హౌస్ ద్వారాలవద్ద పోలీస్ కాపలా వుంచబడింది. ఒకడు ఒక ద్వారంగుండా వస్తుంటే పోలీసులు ఆపారు. (అతణ్ణి తదనంతరం ఆస్వాల్డ్‌గా పోలీసులు గుర్తుపట్టారు.)

"తనను ఆపిన వారితో ఆస్వాల్డ్ నేనక్కడ పని చేస్తున్నా" అని అన్నారు. ఇంకో ఉద్యోగి విజయమేవన్నాడు. అంతట పోలీసు ఆస్వాల్డ్‌ను బైటకు పోనిచ్చారు. బైట ఏమి జరుగుతున్నదో చూస్తాను అని ఆస్వాల్డ్ చెప్పివెళ్ళాడు."

ఆ తర్వాత 45 నిమిషాలకు గస్తీ అధికారి టిప్పిట్‌చే ఆపబడిన ఒక వ్యక్తి టిప్పిట్‌ను హత్యచేసినట్లు ప్రత్యక్షసాక్షి శ్రీమతి హెలెన్ మార్కామ్ చెప్పారు. చేర్‌హౌస్‌కు నాలుగు మైళ్ళ దూరంలో ఈ దుస్సంఘటన జరిగింది. హంతకుడు వరారి అయ్యాడు. పారిపోతూ టిప్పిట్ ఏమో చెప్పబోయాడుకాని మాట పెగలక మరణించాడు. 38 కాలిబర్ గుండు దెబ్బలు రెండింటితో టిప్పిట్ మరణించాడు. వెంటనే పరిసర భవనాలను వెతక నారంభించారు.

ఆ ప్రదేశానికి ఆరుబ్లాకుల ఆవలటెక్సాస్ సినిమావుంది. మరికొంతసేపటికి హాలుకాపియర్ పోలీసులకు వర్తమానం పంపింది. ఒక వ్యక్తి ఎవరో అప్పుడే సినిమా హాలులో ప్రవేశించి విచిత్రంగా వ్యవహరిస్తున్నారని తన కొకరు చెప్పినట్లు ఆమె పోలీసులకు తెల్పింది." యుద్ధ సరకం 'అనే సినిమా అప్పుడు ప్రదర్శిస్తున్నారు. వెంటనే పోలీసులు చుట్టుముట్టారు. తదుపరి లోపలికిపిల్లి ప్రేక్షకులను మొదటి వరుసనుంచి తరిమివేశారు."

వెనుకభాగంలోవున్న ఆస్వాల్డ్ వద్దకు పోలీసులు వచ్చేసరికి ఆతడు ఎగిరి పిస్టల్‌తీసి గుండ్రం లాగాడట. కాని అది పేలలేదు. "ఇదా" అన్నాడు ఆస్వాల్డ్. పోలీసుకు, ఆతడికి పెనుగులాట జరిగింది. ఉభయులూ గాయపడ్డారు. బేడీలు వేస్తుంటే "అంతా అయిపోయింది" అని ఆస్వాల్డ్ అన్నాడు.

పోలీసుభవనాలలోకి తీసుకొని వెడుతూవుంటే "నేను ఎవ్వరినీ చంపలేదు" అని ఆస్వాల్డ్ అరిచాడు. మొదట మొటుగావున్నా తర్వాత నెమ్మదిగా చిరునవ్వులో ఆతను పోలీసులతో మాట్లాడాడు.

భారత విమానాల అటకాయింపు ఇజ్రేలీ చర్య

టెల్‌అవీవ్, నవంబరు 24: భారత నౌకాదళానికి చెందిన రెండు జెట్ యుద్ధవిమానాలు దిక్కూచి తప్పుమార్గ సూచించిన కారణంగా ఇజ్రేలీ అంతరిక్షంలో ప్రవేశించినప్పుడు ఇజ్రేలీ జెట్‌విమానాలు వాటిని అటకాయించాయని, సైనిక ప్రతినిధి ఒకరు నిక్కి యిక్కిడ చెల్లడించారు.

సంగతి సందర్భాలు తెలుసుకున్నమీదట, భారత చోదకులను విమానాలను తిరిగి ప్రయాణం కొనసాగించటం జరిగిందని యీ ప్రతినిధి చెప్పారు.

పీహాక్ తరహాకు చెందిన రెండు భారత జెట్‌విమానాలు ఇజ్రేలీ జెట్‌యుద్ధవిమానాల ఆదేశంపై లిద్దా విమానాశ్రయంవద్ద దిగాయని ఆయన తెలియజేశారు.

అవి సైప్రస్‌నుంచి బిరూట్ పోతూ ఉండగా ప్రమాదవశాత్తూ ఇజ్రేలీ అంతరిక్షంలోకి ప్రవేశించినట్లు దర్యాప్తునుబట్టి తేలిందని ఇజ్రేలీ అధికారులు, భారత చోదకులను, విమానాలను విడుదలచేశారని ఇజ్రేలీ ప్రతినిధి చెప్పారు.

రోడ్డుపై కొట్లాడిన స్త్రీలకు జైలుశిక్ష

విజయవాడలో సంఘటన

విజయవాడ, నవంబర్ 23: ఇరువురు స్త్రీలు నడిరోడ్డుపై అసభ్యంగా పోట్లాడుకున్నందుకు ఒక్కొక్కరికి రెండేసివారాల కారాగారవాసశిక్షను లూనపట్టణ ప్రథమశ్రేణి మేజస్ట్రేటు శ్రీ గుదివాడ పేర్రాజు నిన్న విధించారు. ఒక సంవత్సరంపాటు సత్ప్రవర్తన పూచీకత్తు యివ్వాలనికూడ ఈ స్త్రీలను మేజస్ట్రేటు ఆదేశించారు.

కొత్తపేటలో నూరావజ్రం, వెంకటరత్నం అనే యిరువురు స్త్రీలు రోడ్డుపై అసభ్యంగా మాట్లాడుకున్నారని వారిపై భారత. శిక్షాస్మృతి 160 విభాగంక్రింద కేసుపెట్టారు.

ఈ విధంగా స్త్రీలకు శిక్ష విధించడం లూనపట్టణంలో యిదే ప్రథమం.

అగ్నిప్రమాదంలో 60 మంది వృద్ధుల మృతి

నార్వక్: ఓహియో, నవంబర్ 24: ఇక్కడికి సమీపంలో ఉన్న ఒక వృద్ధులగృహం నేడు మంటల్లో తుడిచిపెట్టుకొని పోయినప్పుడు 60 మందికి పైగా మరణించారు.

అగ్నిప్రమాదంలో ఒక్క పింహద్వారం తప్ప యింకా ఏదీ మిగల్లేదు.

మంటలు లేచినప్పుడు 86 గురు వృద్ధులు, ఆ భవనంలో ఉన్నారని వారిలో 21 మందిని మాత్రం రక్షించటం జరిగిందని అగ్నిమాపకశాఖకు చెందిన 'నర్సు' వెల్లడించారు.

వడగండ్ల వానకు అయిదుగురి మృతి

రోటక్, నవంబర 23: వారాంరంభంలో రోటక్‌జిల్లాలోని పెక్కుప్రాంతాలపై ఎడాపెడా కొట్టిన వడగండ్లవానలో వ్యవసాయపు పనులు చేసుకుంటున్న అయిదుగురు రైతులు మరణించినట్లు యిక్కడి జిల్లా కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలియవచ్చింది.

ఈ గాలివానకు 20 మందికి పైగా గాయపడ్డారని 20 పశువులు నశించాయనీ యీ వార్త పేర్కొన్నది.

కీన్యాప్రభుత్వంనుంచి తొలగించబడిన భారతీయ ఉద్యోగుల కుటుంబాలు స్వదేశానికి తరలివెడుతున్నప్పుడు వైరోబీ విమానాశ్రయంలో కానవచ్చిన హృదయవిదారకమైన దృశ్యం ఇది. వీడ్కోలు చెప్పడంలో పరస్పరం ముక్కులు రుద్దుకొనడం సాంప్రదాయం.—యు.పి.ఐ.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం:

బి. కాం; బి. ఇ; బి. ఎస్‌సి; ఎం. బి. బి. ఎస్. ఫలితాలు

తిరుపతి. నవంబర్ 24: 1963 సెప్టెంబర్‌లలో జరిపిన క్రింది పరీక్షలలో క్రిందినంబర్లుకల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

బి. కాం. డిగ్రీ

(మూడేళ్ల కోర్సు)

పార్టు II

డిస్టింక్షన్: లేరు.

ప్రథమశ్రేణి: లేరు.

ద్వితీయశ్రేణి: లేరు.

తృతీయశ్రేణి: 1626 1627 మరియు 1630.

గ్రూప్ 'ఎ' లో మినహాయింపు పొందినవారు: 1113 1629 32 36 38 39 41 44 మరియు 45.

గ్రూప్'బి'లో మినహాయింపు పొందినవారు: 687 1115 నుండి 17 1631 మరియు 46 నుండి 49.

686 నంబరుగల అభ్యర్థి పరీక్ష ఫలితము తరువాత ప్రకటింపబడును.

బి. ఇడి.

పార్టు I మాత్రం

ప్రథమశ్రేణి: లేదు,

ద్వితీయశ్రేణి: లేదు.

తృతీయశ్రేణి: 1 2 5 నుండి 7 9 10 13 15 నుండి 17 19 నుండి 21.

మొ॥ సం॥ ఎం. బి. బి. ఎస్. పార్టు 1 (నూతన నిబంధనలు)

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: లేరు.

ఇంగ్లీషులో ఉత్తీర్ణులు: 109 15 21 27 నుండి 29 33 నుండి 36 39 44 48 49 51 55 నుండి 59 మరియు 61 నుండి 63.

ఫిజిక్స్‌లో ఉత్తీర్ణులు: 107 08 15 19 22 23 33 45 48 మరియు 49.

కెమిస్ట్రీలో: 107 09 నుండి 11 13 14 16 17 23 26 32 33 37 నుండి 43 45 46 50 54 55 57 నుండి 60 మరియు 64.

బాటనీలో: 107 08 11 నుండి 15 17 నుండి 21 23 నుండి 25 32 34 35 38 నుండి 40 45 నుండి 49 53 57 60 64 మరియు 65.

జువాలజీలో ఉత్తీర్ణులు: 107 08 40 46 52 56 మరియు 59 నుండి 61.

గమనిక: 130 మరియు 131 నంబర్లుగల అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ప్రీ-ప్రొఫెషనల్

(వెటర్నరీ సైన్స్)

పార్టు—I

ఇంగ్లీషులో ఉత్తీర్ణులు: 168 69 76, 78 నుండి 80 84 88 94 మరియు 96.

ఫిజిక్స్‌లో: 167 92 మరియు 98.

కెమిస్ట్రీలో: 176 మరియు 195.

బాటనీలో: 167, 85, 89 91 మరియు 92.

జువాలజీలో: 167, 83, 86 నుండి 89 93 మరియు 98.

పార్టు II — ప్రాక్టికల్స్

ఫిజిక్స్‌లో: లేరు.

కెమిస్ట్రీలో: 173 మరియు 175.

బాటనీలో: 170 71 78 85 89 మరియు 90.

జువాలజీలో: 172 83 నుండి 86 88 నుండి 90 92 మరియు 94.

బి. ఎస్‌సి. (అగ్రికల్చర్)

(మొదటి పరీక్ష)

ఇంగ్లీషులో: 200 04 08 14 15 17 21 24 26 మరియు 28.

ఫిజిక్స్‌లో ఉత్తీర్ణులు: 203 11 20 22 మరియు 31.

కెమిస్ట్రీలో: 201 02 05 07 08 10 నుండి 12 15 నుండి 17 22 నుండి 25 27 29 31 మరియు 32.

బాటనీలో: 199 201 06 09 11 నుండి 13 15 16 18 20 నుండి 23 మరియు 31.

జువాలజీలో: 201 06 09 11 12 15 నుండి 17 21 మరియు 30.

బి. ఇ. I

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు: 1 4 8 15 17 74 మరియు 75.

థియరీ

ఇంగ్లీషు: 1 2 3 5 నుండి 7 13 14 16 18 71 72 మరియు 76.

మేథమేటిక్స్ I: 2 3 5 నుండి 7 9 13 14 16 18 21 25 28 30 31 35 39 42 49 నుండి 51 54 57 59 60 67 71 72 76 79 80 82 86 90 94 95 100 1 3 నుండి 5 మరియు 246.

మేథమేటిక్స్ II: 2 3 7 13 14 16 18 20 21 25 28 30 34 35 44 47 48 52 57 60 72 76 78 82 86 87 91 94 మరియు 102.

ఫిజిక్స్ I: 26 28 39 43 నుండి 46 54 58 60 నుండి 62 71 92 మరియు 246.

కెమిస్ట్రీ I: 2 6 9 13 16 20 నుండి 22 27 29 41 46 48 51 54 57 60 71 72 76 83 87 88 93 98 101 102 104.

జామిట్రికల్ డ్రాయింగ్: 2 3 5 నుండి 7 9 13 14 16 18 23 53 71 76 106.

ఇంజనీరింగ్ మెటీరియల్స్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్: 2 3 5 నుండి 7 9 13 14 16 18 35 40 52 55 68 71 76 81 96,

బిల్డింగ్ డ్రాయింగ్: 2 3 5 నుండి 7 9 13 14 16 18 40 56 66 71 72 76 85 97.

ప్రాక్టికల్స్

ఫిజిక్స్ I: 2 3 నుండి 7 9 12 14 16 18 31 33 34 42 నుండి 44 56 63 నుండి 65 69 71 72 76 మరియు 80.

కెమిస్ట్రీ I: 2 3 5 నుండి 7 9 13 16 18 24 32 36 37 45 64 65 70 72 76 77 84 99 104 మరియు 106.

వర్క్‌షాప్ ప్రాక్టీసు I: 2 3 5 నుండి 7 9 13 14 16 18 71 72 మరియు 76.

గమనిక: 73 మరియు 89 నంబర్లుగల అభ్యర్థుల పరీక్షాఫలితాలు తరువాత ప్రకటించబడును.

శ్రీ యస్. ఎ. యల్. నారాయణరావు

బొంబాయి, నవంబరు 20: బొంబాయి ఇన్‌కమ్‌టాక్సు కమిషనర్ శ్రీ ఎస్. ఎ. ఎల్. నారాయణరావుగారిని కేంద్ర రెవిన్యూ బోర్డులో సభ్యులుగా భారత ప్రభుత్వము వారు నియమించారు. ఇంత మేధావిగల పటిమ ఆంధ్రులకు దుర్కుట చాలా గర్వకారణము. గాన బొంబాయి ఆంధ్రులు, బొంబాయి ఆంధ్రమహాసభ ఆధ్వర్యమున, సభాప్రాంగణములో ఆదివారమునాడు తమ సంతోషమును వెల్లబుచ్చుతూ వారికి సన్మానము చేశారు.

అధ్యక్షులు శ్రీ . నరసింహమూర్తిగారు సభికులకు శ్రీనారాయణరావుగార్ని పరిచయము చేశారు. శ్రీ నారాయణరావుగారు మాట్లాడుతూ ఆంధ్రు లందరూ కలసిమెలసి ఉంటే ఎల్లాంటి కార్యమునైనను నెరవేర్చవచ్చునని చెప్పారు.

ఆంధ్ర విద్యా సంస్థ తరపున శ్రీ ఏలేశ్వరపు శ్రీ మమూర్తిగారు, (కార్యదర్శి) శ్రీ నారాయణరావుగారికి పూలమాలలను వేశారు. ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసరు శ్రీ ఎస్. వి. సుబ్బారావుగారు శ్రీ నారాయణరావుగార్ని గురించి ప్రసంగించారు. కార్యదర్శి వందన ములతో సభ ముగిసింది.

ఉపాధ్యక్ష పదవి

వాషింగ్టన్, నవంబరు 24: అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్‌సన్ స్థానే ఉపాధ్యక్ష పదవి భాలీగావుంది. ప్రథమప్రతినిధుల సభ సభాపతి శ్రీ జాన్ కార్మాక్ వారసత్వ పరంపరలో మొదటివారుగా వున్నారు.

స్వర్గీయ కెనడీ సోదరుడు, అటార్నీ జనరల్ రాబర్టు కెనడీ ఉపాధ్యక్ష పదవివారికి సత్వ పరంపరలో అయిదవ స్థానములో వున్నారు.

తిరుగుబాటు వర్గాలతో చర్చలు

బర్మాప్రభుత్వం వివరణ

రంగూను, నవంబరు 24: ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ప్రాంతీయ స్వాతంత్ర్యాన్ని కోరుతున్న రెండు తిరుగుబాటు వర్గాలతో శాంతి సంప్రతింపులను విరమించుకున్నట్లు బర్మాను పాలిస్తున్న విప్లవమండలి నిన్న ప్రకటించింది:

కచిన్ స్వాతంత్ర్యసంఘంలో చర్చలను నవంబరు 15 వ తేదీన విరమించుకున్నట్లు ప్రకటన తెల్పింది. యుద్ధవిరమణకు సంబంధించిన ఒప్పందం కుదరకపోవటమే దీనికి కారణం.

ప్రభుత్వం 15 సంవత్సరాలుగా వివిధజాతి వర్గాలతో పోరాటం సాగిస్తున్నది.

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం

మెట్రిక్యులేషన్ ఫలితాలు

తిరుపతి, నవంబర్ 24: 1963 సెప్టెంబర్‌లో జరిపిన మెట్రిక్యులేషన్ పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

గమనిక: ఉత్తీర్ణులైన వారిలో 75%, అగ్రిగేట్ మార్కులకంటే ఎక్కువ మార్కులు పొందినవారికి 'డి' గ్రేడు, 60% అగ్రిగేట్ మార్కులకు మించిన మార్కులు పొందినవారికి గ్రేడ్ 'సి' 50 శాతానికిమించి, 60% లోపు మార్కులు పొందినవారికి గ్రేడ్ 'బి', 50%లోపు మార్కులు వచ్చినవారికి 'సి' గ్రేడ్ ఇవ్వబడినది.

పూర్తి పరీక్ష

గ్రేడ్ 'డి' లేరు.

గ్రేడ్ (ఏ) లేరు.

గ్రేడ్ (బి) 18 మాత్రం.

గ్రేడ్ 'సి' 2 5 21 32 38 39 58 59 మరియు 66.

గమనిక:—గ్రేడు [illegible] అభ్యర్థుల [illegible] ఎంపికచేయబడినవి.

ప్రజాస్వామ్యానికి పెట్టనికోట కెనెడి

అఖిలభారత కాంగ్రెసు సంఘం శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, నవంబరు 23: "అధ్యక్షుడు కెనెడి ఒక హంతకుని తుపాకీగుండుకు బలియై ఘోర్త విస్మయము, నిరాశానిస్పృహలు కలిగించినవి. శ్రీ కెనెడి ప్రపంచ రాజకీయ చేష్టలలోకల్లా శ్రేష్ఠులు" అని అఖిలభారత కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన సమావేశములో చేసిన తీర్మానములో పేర్కొన్నారు.

"ఆయన శాంతికోశము నిండిన అనేక మార్గములు మరో ప్రపంచయుద్ధము రాకుండా నివారించాయి. స్వేచ్ఛా ప్రపంచము, ప్రజాస్వామ్య ప్రపంచానికి ఆయన పెట్టనికోట. మనదేశం, మన ప్రజలపట్ల ఆయన సానుభూతి అపారమైనది. అత్యవసర పరిస్థితిలో మనకు వారెంతయో సహాయం చేశారు" అని కూడా ఆ తీర్మానములో వుంది.

లాల్ బహదూర్ సంతాపం

అలహాబాద్, నవం 23: అధ్యక్షుడు శ్రీ కెనెడి మరణంవల్ల ప్రపంచం ఒక గొప్ప వ్యక్తిని, ఒక గొప్పనాయకుణ్ణి కోల్పోయిందని మాజీ దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి అన్నారు.

శ్రీ శాస్త్రి ప్రస్తుతం అలహాబాదు జిల్లాలోని తమ పార్లమెంటరీ నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, అమెరికా అధ్యక్షుని మరణవార్తనిని తాము ప్రగాఢ సంతాపానికి లోనయ్యామనీ, నిర్భాంతి చెందామనికూడా ఆయన అన్నారు.

"ఇది అత్యంత సంతాపకరమైన వార్త. శ్రీ కెనెడి అధ్యక్ష పదవిని అలంకరించిందిలగాయతూ పెక్కురంగాలలో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ప్రపంచ శాంతికోసం ఆయన గణనీయమైన కృషిచేశారు." అని శ్రీ శాస్త్రి వివరించారు.

రాజాజీ జోహార్లు

న్యూఢిల్లీ, నవం "అధ్యక్షుడు శ్రీ కెనెడి హత్యవల్ల ప్రపంచశాంతికి ప్రమాదకరమైన గాయంతగిలింద"ని స్వతంత్రపార్టీ స్థాపకులు, శ్రీ సి. రాజగోపాలాచారి, అధ్యక్షుడు శ్రీ కెనెడికి జోహారులర్పిస్తూ వ్యాఖ్యానించారు.

గత జూన్ మాసంలో న్యూఢిల్లీలో జరిగిన అణ్యాస్త్ర వ్యతిరేక మహాసభ తరపున అమెరికా వెళ్లిన ప్రతినిధివర్గం నాయకుడుగా శ్రీ రాజగోపాలాచారి అధ్యక్షుడు శ్రీ కెనెడిని గత సంవత్సరం కలుసుకున్నారు.

ఎం. జె: దేశాయ్ సానుభూతి

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్ అమెరికా రాయబారి కార్యాలయానికి వెళ్లి, తమ సంతాపం తెలియజేశారు. అక్కడ తన్ను ఒక గ్రంథంలో సంతకం చేశారు.

అయూబ్ సంతాపం

లాహోర్, నవంబరు 23: అధ్యక్షుడు శ్రీ కెనెడి హత్య "పిరికిపంద చర్య" అని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నేడు అన్నారు.

శ్రీ అయూబ్ చేసిన ప్రకటన ఇంకా ఇలా ఉంది: అధ్యక్షుడు శ్రీ కెనెడి హత్య గావింపబడ్డారన్నవార్త నన్ను నిర్ఘాంతపరచింది. ఆ నీచమైన చర్యను ఖండించడానికి తగినమాటలు కనిపించటంలేదు.

"ఇంతపెద్ద నష్టాన్ని భరించవలసి వచ్చినందుకు అమెరికా ప్రభుత్వానికీ, ప్రజలకు, నా తరపున, పాకిస్తాన్ ప్రభుత్వం తరపున మా ప్రగాఢ సానుభూతిని అందజేస్తున్నాను. శ్రీమతి కెనెడికి, ఆమె పిల్లలకు మా సంతాపం తెలుపుతున్నాం."

సిరిమావో శ్రద్ధాంజలి

కొలంబో, నవంబర్ 23: ప్రచ్ఛన్నయుద్ధాన్ని అంతమొందించి, ప్రపంచంలో ఉద్రిక్తతలను తగ్గించే నిమిత్తం నిజాయితీతోనూ, పట్టుదలతోనూ కృషి చేసినందుకు అధ్యక్షుడు శ్రీ కెనెడిని "కృతజ్ఞతాభావంతల ప్రపంచం" చిరకాలం జ్ఞాపకం ఉంచుకుంటుందని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడొక ప్రకటనలో పేర్కొన్నారు

అణ్యాస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధం ఒప్పందాన్ని రూపొందించినవారిలో ఆయన ఒకరనీ, ఇది ప్రపంచ శాంతి సాధనకు ఇటీవల జరిగిన కృషిలో గణనీయమైనదనీ అమె అన్నారు. తమ దేశంలో పౌర హక్కులకు సంబంధించి సవాలుచేస్తున్న సమస్యల పట్ల సానుభూతిపరుడు, వాస్తవికతకు అనుగుణము అయిన విధానాన్ని శ్రీ కెనెడి ధైర్యంగా అనుసరించారనీ, ఈ విధానం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసించబడిందని కూడా శ్రీమతి సిరిమావో తెలియజేశారు.

కాంబోడియా సంతాపం

నాంపెన్, నవంబరు 23: అధ్యక్షుడు శ్రీ కెనెడికోసం రెండు రోజులపాటు దేశవ్యాప్తంగా సంతాప వారం వెల్లడించాలని కాంబోడియా ప్రధాని శ్రీ సిహనౌక్‌నేడు ఉత్తర్వుచేసినట్లు ప్రభుత్వప్రకటన ఒకటి పేర్కొన్నది.

ఈ ప్రకటనను కాంబోడియా జాతీయ రేడియో ప్రసారం చేసింది.

కెనెడీ, సేనాధిపతులకు కృష్ణమీనన్ జోహార్లు

దర్భాంగ, నవంబర్ 24: కెనెడి హత్య 'ప్రపంచానికి సంభవించిన ఘోరమైన విషాద సంఘటన' అని భారతదేశపు మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు. శ్రీ కెనెడి ధైర్య సాహసాలు కల వ్యక్తి అని, ప్రపంచంలోని ఉద్రిక్తతలను సడలించటంలో ప్రముఖ పాత్రను వహించారని ఆయన నిన్న సాయంత్రం దర్భాంగ సమీపంలోని లాహారియా సరైలో దర్భాంగ జిల్లా ప్రజాభిక్షా సంఘం ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ కెనెడికి జోహార్లర్పించారు.

[illegible] సేనాధిపతులు మరణించినందుకు శ్రీ మీనన్ నిర్ఘాంతి రేడియో టెలివిజన్ ప్రచారాన్ని కూడా [illegible] బట్టి మాట్లాడుతూ అన్నారు. అలుపు ఉపన్యాసం ఇచ్చిన ప్రసారం చేయబడింది.

ఈ అకస్మాత్తు హత్యను ప్రజలు విచారించుకుంటారని నా నమ్మకం. జరుపబడిన నరహత్యలు కాబట్టి కాదు కాస్త్రీ అన్నారు. [illegible] అతిరథుడు [illegible] ఇవి.

[illegible] అభిప్రాయ భేదాలు రష్యా, క్యూబా [illegible] ఉన్మాద పరిస్థితులు [illegible] కెనెడి హత్యను ఆధారం చేసుకుంటున్నారని [illegible] అనిన్నర్థిస్తూ నిరోధకం [illegible] కెనెడి గారని ఆయన అన్నారు.

పెకింగ్ రేడియో విన్నచూపు

పెకింగ్, నవంబరు 23: "పెకింగ్‌రేడియో నేటి ఉదయంచేసిన ప్రసారంలో భారత, కాంబోడియాదేశాలలో అమెరికా అనుసరిస్తున్న విధానాలను దుయ్యబడుతూ, అధ్యక్షుడు శ్రీ కెనెడి హత్యావార్తను చిన్నచూపు చూసింది.

నవచైనా వార్తాసంస్థ శ్రీ కెనెడి హత్యావార్తను క్లుప్తంగా, వ్యాఖ్యానమేమీలేకుండా అందజేసింది. "పెకింగ్ వార్తాపత్రికలేవీ ఆ వార్తను ఇంతవరకూ ప్రచురించలేదు.

జలుబు మరియు జ్వరవిష్టములనుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు

'ఆస్ప్రో'

జలుబు తొలిదిన్నాళ్ళు కనబడగానే 'ఆస్ప్రో' సేవించండి. తలనొప్పి, నుంటినొప్పి, వెన్నుపోటు, జిహ్వమొద్దుబడు, గొంతునొప్పి, వరమువచ్చారి, శరీరక నొప్పులు, జాతరము కూడా 'ఆస్ప్రో' హరి లేకుండా, తప్పకుండా నివారిస్తుంది.

'ఆస్ప్రో'లో వున్న శక్తివంతమైన ఔషధమ తంతి, నిరపాయకరమగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము రుజువు చేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా లక్షలాది మంది బాధితులకు నిశ్చిత బాధ నివారణకు విశ్వాస వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధం లేదు. దీనిని సురక్షితంగా ఎంత కాలమైనా సేవించ వచ్చును. 'ఆస్ప్రో' లక్షలాది మందికి సంతుష్ట ఔషధం. ప్రపంచంలో ఇంతమువ్వరలాగా అమ్ముడుపోతున్న జ్వరనివారిణి ఔషధం మరొకటి లేదు. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గర వుంచుకోండి.

'ఆస్ప్రో'

అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి

నికొలాస్‌వారి తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు పేరు గ్యారంటీ కంపు

A.G.159.TEL.



కుర్చీలో కూర్చున్నపుడు వలసినచోట్ల వలసినంతగానే వంపు లుండటంవల్ల సుఖంగా వుండగలదు కనుక ఈ కుర్చీనే ఎవరైనా చూపిస్తారు... పైగా ఉక్కు గొట్టంతో చేసిన దీని ఫ్రేము చాలా దృఢమైనది... అన్ని లోహపు భాగాలకు స్టోఎనామెల్ వేసినందున ఏమాత్రం తుప్పు పట్టదు.

CROMELITE MANUFACTURING

వేలాది రేపటి రోజులకు సేవ చేయగలదు

శ్రేష్ఠమైన గుణాల ప్రోవు

- లోహపు భాగాలన్నింటికి భాస్వరపు పూతపూసి, స్టోఎనామెల్ వేసి, తుప్పు పట్టకుండా చేయబడినవి
- కూర్చొనే సీటు, ఆనుకునే వెనుకభాగం ఆకారాలు సౌఖ్యానికి అరామాలు
- తడిగుడ్డతో తుడిస్తే చాలు. అతి శుభ్రంగా వుండగలవు
- మడత పెట్టడానికి ప్రత్యేకమైన ఏర్పాటు
- జారకుండాను, పెచ్చులు లేవకుండాను వుంచడానికి వనరైన రబ్బరు కీలమండలు
- అనేక రంగులలో కలవు

తయారుదారులు:

క్రోమెలైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

పి.బి.నం. ఇండియా ఎక్స్‌టెన్షన్ స్టేషన్, కలకత్తా-1

విజయవాడ పురపాలక సంఘం అవసర సమావేశం

చేర్మన్ తీర్పుకు నిరసనగా 4 గురు కాంగ్రెసు సభ్యుల నిష్క్రమణ

(ఆంధ్రపత్రిక

నాగార్జునసాగర్ కు మరో 3 కోట్ల 56 లక్షల అప్పు

—కేంద్రంచే మంజూరు

న్యూఢిల్లీ, నవంబర్ 24 :

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణకు ఈ సంవత్సరం అయ్యే ఖర్చులకుగాను కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరో 3 కోట్ల 56 లక్షల రూపాయల అప్పును మంజూరు చేసింది.

1955–56 నుంచి ఇంతవరకు కేంద్రం ఈ ప్రాజెక్టు నిర్వహణకుగాను రాష్ట్రానికి ఇచ్చిన అప్పులు రు 66,42,23 243 లు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ముందు 91 కోట్ల 12 లక్షల ఖర్చు సరిపోతుందనుకున్నారు. కాని తర్వాత అంచనాలనుబట్టి రు 139 కోట్ల 53 లక్షలు కావచ్చునని తేలింది. మూడవ ప్రణాళికలో ఈ ప్రాజెక్టు నిర్మాణం ఖర్చులకుగాను 50 కోట్ల రూపాయలు కేటాయించబడినాయి.

ప్రత్యేక రైల్వే జోన్ ఆవశ్యకత

మంత్రికి ఆంధ్ర ఎం. పీ. ల వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 25: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 20 మంది పార్లమెంటుసభ్యులు శ్రీ పి. వెంకటసుబ్బయ్య నాయకత్వాన ఈ వేళ రైల్వేమంత్రి శ్రీ హెచ్. పి. దాస్‌ను కలుసుకుని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రైల్వేమండలం ఏర్పాటు చేయడానికి సత్వరచర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కొత్త రైల్వే మండలం సృష్టించడానికి ఇంతకు మునుపు రైల్వేమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారట్లేకాని దేశంలో ఏర్పడిన అత్యవసరపరిస్థితి కారణంగా ఆ ఆలోచనను తాత్కాలికంగా వాయిదావేసుకొనటం జరిగిందని ప్రతినిధివర్గం మంత్రికి తెలియజేసింది.

ఈ విషయంలో తాము ముందుగా ఎలాంటి ఉద్దేశ్యాలు పెట్టుకొనటంలేదనీ, దీనిని సమగ్రంగా పరిశీలించగలమనీ శ్రీదాస్ వారికి చెప్పినట్లు తెలిసింది.

ప్రాంతీయ ప్రాతిపదికపైగాక, కేవలం పరిపాలనా సౌలభ్యంకోసమే తాము మాతన రైల్వేమండలం ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నట్లు, ప్రతినిధివర్గం మంత్రికి నచ్చచెప్పింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అవసరాలను కేంద్ర, దక్షిణ, ఆగ్నేయ రైల్వేమండలాలు చేయగల్గుతున్నాయనీ, దూరాన ఉన్న కేంద్ర, దక్షిణ మండలాలలో పనిభారం ఎక్కువగా ఉన్నందువల్ల, సికింద్రాబాదు ప్రధానకేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త మండలం ఏర్పాటు చెయ్యాలనీ విజ్ఞప్తి చేసింది.

గిరిజనుల ఆరికాభివృద్ధి

సాంఘిక కార్యకర్తలకు నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 23 "గిరిజన సోదరుల" ఆర్థిక; సాంఘిక స్థాయిని పెంచేందుకు సాంఘిక కార్యకర్తలు కట్టుదిట్టంగా కృషి చెయ్యటం అవసరమని కేంద్రమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు విజ్ఞప్తి చేశారు.

"వెదురుగా అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేస్తే చాలదు. సార్వత్రికమైన అభివృద్ధి స్థాయిని అందుకో గలిగేందుకు గిరిజన సమాజాని కంతటికీ ఏకకాలంలో తోడ్పడాలి" అని కూడా ఆయన అన్నారు.

గిరిజన సంక్షేమ కేంద్ర సలహామండలి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నందా ఈ మాటలను చేశారు. స్వచ్ఛంద సేవకులు, సాంఘిక కార్యకర్తలు మరింత బాగా పనిచేసి, గిరిజనులలో ఆత్మగౌరవం, హుందాతనం, ఆత్మ విశ్వాసం, పెంపొందిన చెయ్యాలని ఆయన చెప్పారు.

పారిశ్రామికరంగంలో సత్సంబంధాలు ముఖ్యం

కేంద్రమంత్రి హాథీ వివరణ

న్యూఢిల్లీ, నవం 23: పారిశ్రామికరంగంలో యజమానులకు, ఉద్యోగులకు మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగటం అవసరమని కేంద్ర కార్మికశాఖ సహాయమంత్రి శ్రీ జైసుఖ్ లాల్ హాథీ నేడు ఇక్కడ నొక్కి చెప్పారు.

రెండు రోజులపాటు కొనసాగనున్న అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం మహాసభను ప్రారంభిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు. పారిశ్రామిక వివాదాలు లేకపోవటంమాత్రంచేత సంతృప్తి చెందే వీలులేదు. వ్యాపారరంగంలోనే కానివ్వండి, ప్రభుత్వరంగంలోనే కానివ్వండి, పారిశ్రామికసంస్థల వాతావరణం పనివారికి, నిర్మాపకులకుమధ్య సహకార సద్భావాలను పెంపొందించ జేసేదిగా ఉండాలి. అట్లా ఉన్నప్పుడే భారత ఆర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికృషి వల్లను, రక్షణ సన్నాహాలవల్లనూ కలిగే పరిణామాలను తట్టుకుని నిలుస గలుగుతుంది."

దేశార్థికవ్యవస్థలో బ్యాంకింగ్ పరిశ్రమ కీలకమైన స్థానం ఆక్రమిస్తోందనీ, ఈ పరిశ్రమలో ఎంత స్వల్పమైన లోపం సంభవించినా, మొత్తం ఆర్థికవ్యవస్థకే ముప్పువిర్పడుతుందనీకూడా శ్రీ హాథీ హెచ్చరించారు.

సిమెంటు వినియోగంలో అక్రమాల నిరోధం

తాసిల్దార్లకు అధికారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 21 : సిమెంటుకు కంట్రోలు ధర విధించడంతో బ్లాక్ మార్కెట్ విరివిగా ప్రారంభమయిందని ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నందున జిల్లాలో తహశీల్దారు స్థాయికి తగ్గని అధికారులకు, హైదరాబాదులోని కంట్రోలు సరుకుల డైరెక్టరు కార్యాలయ అధికారులకు, దాచిన సిమెంటును అక్రమ వినియోగం జరిగిన సందర్భాలను కనిపెట్టవలసిందిగా ఆదేశాలు యిచ్చామని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు సమాధానంగా పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీ నరసయ్య నేడు శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు జవాబిస్తూ 1961—62, 62—63 లలో స్టెయిన్‌లెస్ స్టీలు వగైరా సరుకుల పర్మిట్లు బ్లాక్‌మార్కెట్టుకు మళ్లించబడిన సందర్భాలు 32 పట్టుబడగా 10 కేసులు దర్యాప్తు చేయించామని మిగతావి దర్యాప్తు జరుగుతున్నాయని తెలిపారు. పదింట్లో ఆరు బోగసుగా తేలినవని, మిగతా నాలుగింటికి కేటాయింపులు ఇక నిలిపివేశామనీ చెప్పారు. శ్రీ వావిలాల ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి రాగి, జింకుషీటు, స్టెయిన్‌లెస్ స్టీలు మొదలయిన సరుకుల కేటాయింపు జరగాలంటే దరఖాస్తుదారు అవసరమైన యంత్రాలను, పరికరాలను, ఆవరణను కలిగి ఉండాలని సూచించారు. పెద్ద పరిశ్రమల అవసరాలు తీర్చే చిన్న చిన్న పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. స్టెయిన్‌లెస్ స్టీలు తయారుచేసే యూనిట్లు 92, ఇతర నాన్ ఫెరస్ లోహాలకు 275 యూనిట్లు, రాష్ట్రంలో కలవని తెలిపారు.

ఆఫికల్ ఎస్ట్రానమీకోర్సు: ఉస్మానియాలో సౌకర్యం

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆప్టికల్ ఎస్ట్రానమీలో ఉన్నతవిద్య, పరిశోధన నిమిత్తం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రాంట్ల సంఘం ఆలోచిస్తున్నట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ విశ్వనాథంకు తెలిపారు. హైదరాబాదు, కాకినాడలలో గల బాలికల పాలిటెక్నిక్‌ల విస్తరణ వాటిలోని విద్యార్థినుల పరీక్షా ఫలితాలు, ఆ సంస్థల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని మరో ప్రశ్నకు జవాబిచ్చారు. శ్రీకాకుళంలో పాలిటెక్నిక్ పాఠశాలకై స్థల సేకరణ ప్రయత్నాలు జరుగుతున్నవనీ, పని త్వరలోనే ప్రారంభమవుతుందని హోమీ నిచ్చారు.

గుంటూరు ఆస్పత్రిలో ఆపరేషన్లు

గుంటూరు ఆస్పత్రిలో డాక్టర్లు సేవలో అపరేషన్లు చేయడం (ఎయిర్ కండిషన్ లేదందున) క్షేమం కాదన్న ఉద్దేశంతో వాటిని నిలిపివేశారన్న వార్త నిజం కాదని ఆరోగ్యమంత్రి శ్రీ వై. శివరాం ప్రసాద్ శ్రీ సర్వేశ్వరరావుకు చెప్పారు. ఆస్పత్రిలో పడకల సంఖ్య 600 నుంచి 750 వరకు పెంచే విషయం ఆలోచనలో కలదన్నారు. పంఖాలు కూడా అమర్చగలమని హోమీ నిచ్చారు. సాధ్యమైనంత త్వరలో శస్త్రచికిత్సలు చేసే గదిని ఎయిర్‌కండిషన్ చేయిస్తామన్నారు.



మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఎగ్మూరులోని మ్యూజియంలో ఆంధ్రప్రదేశ్ చిత్రకారుల చిత్రకళా ప్రదర్శనకు గురువారం నాడు ప్రారంభోత్సవం చేశారు.

విశ్వవిద్యాలయాల నిర్వహణ

మంత్రి హామీ: విశ్వనాథం బిల్లు ఉపసంహరణ

హైదరాబాద్, నవంబర్ 22 : విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనసభలో విశ్వవిద్యాలయాల వార్షిక నివేదికలను, జమాఖర్చులను శాసనసభముందు వుంచే విషయమై శాసనం చేసేముందు భారత ప్రభుత్వము, పార్లమెంట్రీ బృందాలవారు ఏ మి చేయనున్నారో చూడదలచినట్లు చెప్పారు. సమయము వచ్చినప్పుడు ప్రభుత్వం చర్య తీసుకోగలదని, ఈ సందర్భములో ఒక శాసనము చేయవలసిందిగా కేంద్రానికి ప్రాసినట్లుకూడా విద్యామంత్రి తెలియజేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ చట్టమును సవరించుటకు ఒక బిల్లును ప్రతిపాదించుటకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అనుమతి కోరగా, విద్యామంత్రి పై ప్రకటన చేశారు.

బిల్లు ప్రతిపాదనకు అనుమతి కోరుతూ విశ్వవిద్యాలయాలు ఎల్లా నిర్వహించబడుతున్నదీ శాసనసభకు తెలియడం అవసరమని నేషనల్ డెమోక్రటిక్‌ల నాయకుడు శ్రీ విశ్వనాథం అన్నారు.

విద్యామంత్రి బిల్లు ప్రతిపాదనకు వ్యతిరేకినన్నూ శ్రీ విశ్వనాథంగారి అభిప్రాయంలో ఏకీభవించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల విషయంలో పబ్లిక్ అకౌంట్సుసంఘం చేసిన సూచనను అంధ్రప్రదేశ్‌లోగూడా అమలు జరపవస్తాని అన్నారు. ఈ సందర్భములో కేంద్రము ఒక శాసనము చేయనున్నట్లు మంత్రి తెలియజేశారు. ఈ సమస్యలన్ని రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

మంత్రి హామీ ఇచ్చినతరువాత శ్రీ తెన్నేటి విశ్వనాథం బిల్లును ఉపసంహరించుకొనుటకు అనుమతి కోరారు. సభవారు అనుమతించారు.

నిజాం చక్కెర ఫ్యాక్టరీ

నిజాం చక్కెర ఫ్యాక్టరీలో వర్తమాన సంవత్సరం 60 వేల టన్నుల పంచదార ఉత్పత్తిగావచ్చని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రామచంద్రా రెడ్డికి తెలియజేశారు. 65 వేల బస్తాల పంచదార మహారాష్ట్రి, మైసూరు రాష్ట్రాలకు, 78 వేల బస్తాలు ఇతర దేశాలకు నిజాం చక్కెర ఫాక్టరీనుండి దిగుమతి అవుతున్నదన్నారు.

1962 బొగ్గు ఉత్పత్తి

శ్రీ ఇ. అయ్యపురెడ్డి ప్రశ్నకు సమాధానము ఇస్తూ 1962 లో రాష్ట్రంలో 31.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. సింగరేణిగనుల అభివృద్ధికి ఋణ సహాయం, వాటాధనం ముక్రిందనహాయం చేస్తామని కేంద్రం హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

విద్యా వేతనాలు

విద్యామంత్రి శ్రీ పి.వి.జి.రాజు నేడు, శ్రీ ఎ. సర్వేశ్వరరావు (కమ్యూ) ప్రశ్నకు సమాధానము ఇస్తూ కేంద్రము 1961–62 లో 42, 1962–63 లో 43, 1963–64 లో 42 ప్రతిభావంతులు ఉపకారవేతనములు కేటాయించినట్లు తెలియజేశారు.

రాజధాని వార్తలు

దేశ రక్షణనిధి దుర్వినియోగం

ఇద్దరి ఉద్యోగుల సస్పెంషన్

హైదరాబాద్, నవంబర్ 23: ముఖ్యమంత్రి శ్రీ సీలంసంజీవరెడ్డి నేడు శాసనసభలో జాతీయ రక్షణనిధి దుర్వినియోగము గూర్చి 50 కేసులు వచ్చినట్లు తెలియజేశారు.

శ్రీయుతులు ఎ. సర్వేశ్వరరావు, జి. సి. కొండయ్య, తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్యల ప్రశ్నకు సమాధానము ఇస్తూ ఇంతవరకు రెండు కేసులు మాత్రము రుజువు అయినాయని, అందులో ఒకటి మహబూబ్‌నగర్ జిల్లాకు మరొకటి మెదకుజిల్లాకు సంబంధించి వున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో నేరంచేసింది పట్వారీలనీ, మెదకులో రెవిన్యూ ఉద్యోగి అనీ, వీరిని సస్పెండుచేసి, అవసరమైన చర్య తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

కొన్ని లంచాలు రుజువు కాలేదని, మరి కొన్నికేసులు దర్యాప్తులో వున్నాయనీ, అలా సరుకులు పద్నిచారిలో అధికారులు, అనధికారులు గూడా వున్నారని అన్నారు.

పొగాకు వుత్పత్తిదార్లకు ఋణసహాయ పథకం

నర్జీయా పొగాకు వుత్పత్తిదార్లకు ప్రత్యేకఋణాలు ఇచ్చే పథకము ఒకటి వుందని అయితే 1963–64 లో దానిని అమలు జరపడము సాధ్యంగా లేదని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు శ్రీ యన్. వెంకటస్వామికి తెలియజేశారు.

మెదకు పట్టణానికి విద్యుత్ సరఫరా

రు 35 వేలు మంజూరు

హైదరాబాద్, నవంబరు 24 : మెదకు పట్టణమునకు విద్యుత్ సరఫరాచేసే నిమిత్తము రాష్ట్ర విద్యుచ్ఛక్తిసంస్థ రు 35 వేలు మంజూర చేసింది. పౌరుల విన్నపము పురస్కరించుకొని 80 స్థంభాలు పాతడం చారు.

పట్టణమునకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయంలో శీఘ్రంగా నిర్ణయం తీసుకున్నందుకు జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. నరసింగరావు విద్యుచ్ఛక్తిసంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావుకు కృతజ్ఞత తెలిపారు.

కర్నూలు జిల్లాలో బస్సు రవాణాపై ఫిర్యాదులు

27 వ తేదీన పరిశీలన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 25: కర్నూలు జిల్లాలో జాతీయం చేయబడిన బస్సు రవాణా సామర్థ్యవంతంగా పనిచేయటం లేదని వచ్చిన ఫిర్యాదులను గురించి చర్చించటానికి నవంబరు 27 వ తేదీన శాసనసభా భవనంలోని 'కమిటీ' గదిలో కర్నూలు జిల్లా శాసనసభ్యులు, రోడ్డు రవాణా సంస్థకు చెందిన తత్సంబంధ అధికారుల సమష్టి సమావేశం జరుగుతుంది.

సమావేశానికి కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షత వహిస్తారు.

క్రమేపీ ఇతరజిల్లాలయొక్క సమస్యల పరిశీలనకు అదే విధంగా కార్యక్రమం ద్వారా ఇటువంటి ప్రజాప్రతినిధులు, కార్పరేషను అధికారుల సమష్టి సమావేశాలను ఏర్పాటు చేయదలిచామని మంత్రి అన్నారు.

కార్పరేషను సభ్యుల తగువులాట

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 25: మొన్న సాయంత్రం కార్పరేషను ఆవరణలో స్వల్పమైన గందరగోళం జరిగింది. కార్పరేషనులోని ఒక కాంగ్రెసుసభ్యుడు కర్రతో మరొక కాంగ్రెసు సభ్యుని వెంటాడిన ఫలితంగా కొద్దిగా గొడవ జరిగింది.

ఈ ఇద్దరుసభ్యులు తగువు లాడుకోవటం చేసే నవంబరు 21 వ తేదీన స్థాయీసంఘం సమావేశాన్ని వాయిదా వేయవలసి వచ్చిందని తెలుస్తున్నది.

ఈ మొత్తమును ప్రభుత్వము, కేంద్ర గిడ్డంగులకార్పరేషన్ చెల్లింపుగా భరించవలసివుంది.

శ్రీ సి. డి. నాయుడు (స్వతంత్ర) ప్రశ్నకు సమాధానముగా వ్యవసాయమంత్రి ఈ విషయాన్ని వెల్లడించి కార్పరేషన్‌లో వాటాధనమునకు కేటాయించిన రు 20 లక్షలను, రు 15.93 లక్షలకు తగ్గించినట్లు తెలియజేశారు. తృతీయప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో రు 16,34,521 ఖర్చు అయిందని అన్నారు.

"1962 మార్చి 31 అంతానికి గిడ్డంగి ఏదీ పూర్తికాలేదు. ఖమ్మం, కర్నూలులో గిడ్డంగులు 1963 – 64 లో పూర్తి అయ్యాయి. భువనగిరి, ఖమ్మం, కర్నూలు (1963-64 లో పూర్తి అయ్యాయి) జడ్చర్ల, కడప, విజయనగరం, నెల్లూరు, చిత్తూరులో గిడ్డంగుల నిర్మాణము జరుగుతోంది. చిత్తూరులో నిర్మాణము ప్రారంభమైంది. ఏలేరు, ప్రొద్దుటూరు, గుడివాడలలో నిర్మాణము త్వరలో ప్రారంభమవుతుంది" అని చెప్పారు.

భారత్‌లో పెట్టుబడికి జర్మన్‌ల అభిలాష

—మంత్రి వాల్టర్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 24 :- తమ దేశంలోని అనేక పెట్టుబడిదార్లు భారత ఆర్థికాభివృద్ధికి సాయపడాలని కుతూహల పడుతున్నారని పశ్చిమ జర్మనీ ఆర్థిక సహకార మంత్రి శ్రీ వాల్టర్ స్కీల్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

భారతదేశంలోని అనేక పెట్టుబడిదార్లు భారత ఆర్థికాభివృద్ధికి సాయపడాలని కుతూహల పడుతున్నారని పశ్చిమ జర్మనీ ఆర్థిక సహకార మంత్రి శ్రీ వాల్టర్ స్కీల్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు. భారత్‌లో తమకువచ్చిన లాభాలను తిరిగి పెట్టుబడి పెట్టాలని కూడా జర్మన్ పెట్టుబడిదార్లు కోరుకుంటున్నారని ఆయన చెప్పారు.

భారతప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నప్పుడు జర్మన్ పెట్టుబడి విషయమై కొన్ని పూచీకత్తులను కోరనున్నామని ఆయన చెప్పారు. వ్యాపారం విషయంలో మన దేశం ఉదారవంతమైన విధానాన్ని అనుసరిస్తున్నదని, భారత్‌వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలనుండి ఎక్కువ సరకులను కొంటున్నదని తెల్పారు. సరోపా సమిష్టివిపణి సభ్యుల వ్యాపార ఆంక్షలను తొలగించి భారత్‌వంటి దేశాలనుండి ఎక్కువగా సరకులను కొనాలనీ తమ ప్రభుత్వం తన వలుకుబడిని వినియోగిస్తుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వవద్ద నిధులు పరిమితంగా ఉన్నందున జర్మనీ ప్రయివేటు పెట్టుబడిదార్లకు ప్రోత్సాహం యివ్వవలసిందని, విదేశాలలో పెట్టుబడి పెట్టదలచిన ప్రయివేటు పెట్టుబడిదార్లకు నడుపాయాల సౌకర్యాలను పార్లమెంటులో పెట్టామని ఆయన వెల్లడించారు.

ప్రభుత్వప్రతినిధులు పరిమితంగా ఉన్నారని జర్మనీ ఆర్థిక సహకార మంత్రి శ్రీ వాల్టర్ స్కీల్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఇంటికి ఎంచిన వస్తువ



యీ రోజులలో ఆడవాళ్లు కుట్టటమే కాకుండా వాళ్ల యిళ్లలో అన్నిటికన్నా ఒక స్యూయింగ్ మిషీను కొని వుంచాలని వున్నది. ఆడవాళ్లకి కుట్టడం అంటే యిష్టం ఉషాకి ధన్యవాదాలు. కొన్ని రోజులు ముందు అన్ని రకాలలో స్యూయింగ్ మిషీన్లు కుట్టడంకోసం సంతోషం యింకా ఎక్కువ అయిపోయింది. ఉషా స్యూయింగ్ మిషీను మీ యిండ్లో ఒకటి కొని ఇంటి అందమును ఎక్కువ చేయండి.

ఆకర్షణీయమైన మా వాయిదా కొనుగోలు పద్ధతిని గురించి మీ సమీపంలో ఉన్న ఉషా డీలరును సంప్రదించండి.

ఉషా కొనండి హాయిగా కుట్టండి

అమెరికా, యింగ్‌లాండ్, పశ్చిమ జర్మనీ వగైరా 50 దేశాలలో ఆడవాళ్ల ఉషా స్యూయింగ్ మిషీన్లు పనిలో వ్యవహరిస్తాయి.

ఆర్ జే ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా-31.

మెసర్సు ఉషా సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
మెసర్సు పి.ఎల్. మల్‌హోత్రా, 3/127, మౌంట్‌రోడ్, తౌజండ్‌లైట్స్, మద్రాసు-6.
షరతులు లేని ఉచిత ప్రదర్శనకు మీ సమీపమందలి ఉషా డీలర్లను సంప్రదించండి.

విడిభాగాలు సాలీనా 3.2 కోట్ల మైళ్లు తిరిగే బస్సులమీద పరీక్ష చేయబడి ప్రతిపాదింపబడ్డాయి

టివియస్ వారిచేత మరియు వారి అంగసంస్థలచేత విక్రయింపబడే విడిభాగాలు సదరన్ రోడ్‌వేస్ వారు యేటా 3.2 కోట్ల రోడ్డు రవాణాకై నడుపుతూన్న బస్సులమీద పరీక్ష చేయబడి ప్రతిపాదింపబడ్డాయి. అందుచేతే ఈ విడిభాగాలు కొంటే కార్యసంసిద్ధికరమైన పనితనాన్ని కల్గింపకమానవు.

Standard Battery స్టాండర్డ్ బ్యాటరీ
allite ఎలైట్ బల్బులు Bulbs
FERODO Brake Linings ఫెరోడో బ్రేక్ లైనింగులు
Fenner Fan Belts ఫెన్నర్ ఫాన్ బెల్టులు
DOUBLE LIFE PRECISION PARTS డబుల్ లైఫ్ ప్రెసిషన్ పార్టులు
KAP AUTO PARTS కెఎపి ఆటో విడిభాగాలు
MICO Fuel Injection Parts మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ భాగాలు

TVS
టి. వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై - తిరుచి - తిరునల్వేలి - పుదుక్కోటై - శేలమ్ - కోయంబత్తూరు - ట్రివేంద్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు - శికింద్రాబాదు (ద)
మద్రాసు ఆటోసర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - బెంగుళూరు.

HELLA Horns హెల్లా హార్న్స్

ROLON Timing Chains రోలన్ టైమింగ్ చెయినులు
TRANCO VALVES ట్రాన్‌కో వాల్వులు
carlra SPRINGS కెనరా స్ప్రింగులు & లీవులు Springs and Leaves
QHR Tie Rod Ends ఖ్యూహెచ్‌ఆర్ టై రాడ్ ఎండ్స్
W/I Commercial Wheels డబ్ల్యు ఐ కమర్షియల్ వీల్స్
BORG & BECK Clutch Spares బార్గ్ & బెక్ క్లచ్ భాగాలు
FRITZ Filter Elements ఫ్రిట్జ్ ఫిల్టర్ ఎలిమెంట్స్

IWT/TVS/2136

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.